సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 27 మార్చి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 152
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ విదియ ప.3.14, చిత్త ప.2.42 వర్జ్యం రా.8.44 నుంచి 10.28 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.32 వరకు

# తీహార్ జైలుకు కవిత



- కవితకు రిమాండ్ విధించిన కోర్టు
- బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ కోర్టు
- ఏప్రిల్ 1వ తేదిన బెయిల్ పిటిషన్‌పై విచారణ
- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భారీ షాక్ తగిలింది. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. ఈ నాటి విచారణ సందర్భంగా ఆమె పిటిషన్ పై తీర్పును కాసేపు రిజర్వ్ లో ఉంచిన కోర్టు కాసేపటి క్రితం తీర్పును వెలువరించింది. ఆమెకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తీర్పును వెలువరించింది. ఆమెను తీహార్ జైలుకు తరలించాలని పోలీసులను ఆదేశించింది. కాసేపట్లో కవితను తీహార్ జైలుకు పోలీసులు తరలించనున్నారు.

## వైసీపీని భూస్థాపితం చేద్దాం

- అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు
- ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ.3 వేల భృతి
- వైసీపీ మళ్లీ వస్తే మీ సొంత ఆస్తులపైనా హక్కులుండవు
- యువశక్తిని నిర్వీర్యం చేసి సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్
- కుప్పం యువత సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

యువత ఉత్సాహం చూస్తుంటే నాకు మళ్లీ నా పాతరోజోజులు గుర్తొస్తున్నాయి. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నేను మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా. యువతను ఎప్పుడు చూసినా నాకు ఉత్సాహం వస్తుంది. నేను ఆధారపడింది యువశక్తిపైనా. పని చేసింది..చేసేది యువత కోసమే. ఎక్కడైతే యువత సమర్థవంతంగా ఉంటుందో అక్కడ విజయం ఉంటుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.



2లో

## నష్టాల్లో కొనసాగిన మార్కెట్లు



5లో

- 361 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 92 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ
- డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 83.29


## అనకాపల్లి వైసిపి ఎంపీ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం



7లో

- కుమార్తెకు మాడుగుల ఎమ్మెల్యే సీటు
- సిట్టింగ్ ఎంపీకి సీటు నిరాకరించిన జగన్
- ఇప్పటికే బిజెపి అభ్యర్థిగా సీఎం రమేశ్ పేరు ఖరారు

## గత సర్కారు పాపం-బాధితులకు శాపం





6లో

- నిర్లిప్తమైన ఫిర్యాదులతో క్యూ కడుతున్న జనం
- బెంబేలెత్తుతున్న ఖాకీలు
- దన్నుగా నిలిచిన నేతలు
- పోలీసు యంత్రాంగానిది పలాయన మంత్రమేనా!

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు లేరు

- వెంట్రుక కూడా పీకలేవ్ : కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- కిషన్ రెడ్డి కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా
- కుర్కురేలు పంచడం, లిఫ్టు ప్రారంభించడం తప్ప కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శ
- లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని వ్యాఖ్య



3లో

## తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందని వెల్లడి
- కర్నాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయ స్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుంది
- లోక్‌సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి



3లో

తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందన్నారు. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు. తుక్కుగూడ సభలోనే జాతీయస్థాయి గ్యారెంటీలపై ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతారన్నారు.

## అంతా ఇంతే!




అలా మాట్లాడే ఇక్కడి దాకా తెచ్చుకున్నారు

## వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి రోజురోజుకు వైఎస్సార్‌సీపీ లోకి వలసలు పెరుగుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో వివిధ జిల్లాలకు చెందిన నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజంపేట టీడీపీ ఇంచార్జి గంటా నరహరి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గంటాకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## మూడు పార్టీల జెండాలు వేరైనా ఒక్కటే అజెండా



- నేడు ఏపీ బీజేపీలో పలువురి చేరికలు
- మూడు పార్టీల కలయిక చారిత్రాత్మకం పురందేశ్వరి వ్యాఖ్యలు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రామరాజ్యం ఏర్పడుతుందని వెల్లడి
- రాష్ట్ర బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి

వివరాలు-2లో

## బడా నేతల గుండెల్లో రైళ్లు

- రట్టవుతున్న ఫోన్ టాపింగ్ గుట్టు
- కీలక దశలో దర్యాప్తు
- పోలీసు అధికారుల పాత్రపై స్పష్టత
- ఇక బిఆర్ఎస్ నేతల వంతు?

తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ కేసు పెను ప్రకంపనలు సృష్టిస్తున్నది. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు విచారణను ఎదుర్కొంటున్నారు పలువురిని అరెస్ట్ కూడా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో విచారణలో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులతో పాటు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో పలువురు మంత్రులు మరియు రాజకీయ పార్టీల నేతల ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఈ వ్యవహారం పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనలు సైతం సృష్టిస్తున్నది. మరి కొద్ది రోజుల్లో పలువురు రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరమీదకి రానున్నాయి. వారిపై కూడా కేసులు నమోదు చేసే దిశగా పోలీస్ యంత్రాంగం ఉన్నత స్థాయిలో కసరత్తు ప్రారంభించింది



7లో



● సీఏఏకి అనుకూలంగా ఓటేసింది వైసీపీ ఎంపీలేనన్న నారా లోకేశ్ ● ఇప్పుడు టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం ● సీఏఏ వస్తే మైనారిటీలు దేశం విడిచి వెళ్లాలనేది ఒక ఫేక్ న్యూస్ అని వెల్లడి

## దయచేసి ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు : నారా లోకేశ్

విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... నాడు సీఏఏకి అనుకూలంగా సంపూర్ణ మద్దతు పలికింది జగన్ పార్టీ ఎంపీలేనని అన్నారు. ఇప్పుడు టీడీపీపై వారే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి పోటీ చేస్తున్నారు. జగన్ కేసులన్నింటిలో ఆయన ఏ2. ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, సీఏఏకి మేం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం అని చెప్పాడు.

సీఏఏ గురించి వారికి ఆనాడు తెలియదా? ఆ చట్టం గురించి సందేహాలు ఉంటే ఎందుకు అనుకూలంగా ఓటేశారు? ఇప్పుడెందుకు దుష్ప్రచారం చేస్తున్నారు? సీఏఏ వల్ల మైనారిటీ సోదరులు భారతదేశం వదిలి వెళ్లిపోవాల్సి వస్తుందని ఎవరు చెప్పారు? ఏ పేపర్ చెప్పింది? సాక్షి పేపర్ చదివితే ఆరోగ్యానికే హానికరం. సాక్షి టీవీ చూస్తే మనకు గుండెపోటు కూడా వస్తుంది... దయచేసి ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు. సీఏఏ గురించి దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు.

మైనారిటీలు దేశం విడిచి వెళ్లల్సి ఉంటుందనేది ఒక ఫేక్ న్యూస్. మోదీ చెప్పలేదు, చంద్రబాబు చెప్పలేదు, పవనన్న చెప్పలేదు. ఈ విషయంలో కూటమి పెద్దలతో సరైన వేదికపై హామీ ఇప్పించే బాధ్యత నాది అని నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

# వైసీపీని భూస్థాపితం చేస్తేనే భవిష్యత్

● అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం ● ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ● ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.3 వేల భృతి ● వైసీపీ మళ్లీ వస్తే మీ సొంత ఆస్తులపైనా హక్కులుండవు ● యువశక్తిని నిర్వీర్యం చేసి సర్వనాశనం చేసిన దుర్మార్గుడు జగన్ ● యువత జీవితాన్ని చీకటిమయం చేసిన జగన్‌ను ఇంటికి పంపాలి ● కుప్పం యువత సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

కుప్పం నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి : యువత ఉత్సాహం చూస్తుంటే నాకు మళ్లీ నా పాతరోజోజులు గుర్తొస్తున్నాయి. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నేను మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా. యువతను ఎప్పుడు చూసినా నాకు ఉత్సాహం వస్తుంది. నేను ఆధారపడింది యువశక్తిపైనా. పని చేసింది..చేసేది యువత కోసమే. ఎక్కడైతే యువత సమర్ధవంతంగా ఉంటుందో అక్కడ విజయం ఉంటుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఏ వ్యక్తి అయినా వుట్టుకతో చిన్న వ్యక్తిగానే వుడతాడు..మహాత్మగాంధీ, అంబేద్కర్, ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో వుట్టిన వారే. నేను కూడా చిన్న రైతు కుటుంబంలో వుట్టాను. నా చిన్నతనంలో లాంతర్లు పెట్టి చదువుకున్నా. ఉక్కు కండరాలు ఉండే యువతను నాకు ఇవ్వండి ప్రపంచాన్ని మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఆయన అన్నదాన్ని నేను నిరూపించా. బాగా చదివిస్తే యువత ప్రపంచాన్నే జయిస్తారు. వందల ఎకరాలు, డబ్బులు ఇచ్చినా తెలివిలేని వాడు అయితే పోగొట్టుకుంటాడు. నాడు ఎలక్ట్రానిక్ ఎక్స్ ఛేంజ్ పెడతానంటే ఎగతాళి చేశారు. కానీ చేసి చూపించాను. డి రెగ్యులేషన్ తో టెలికమ్యునికేషన్ విధానాన్ని తీసుకొచ్చాం. నా తమ్ముళ్లకోసం జీవితాంతం పని చేస్తా. రాష్ట్రంలో పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేవు. యువత నిరాశతో ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు లేవు. మీ జీవితాలను చీకటి మయంచేసిన జలగను ఇంటికి ఎంపాలన్నారు. మోసం చేయడంలో జగన్ దిట్ట : జాబ్ కేలండర్ ఇస్తానన్నాడు. ఐదేళ్లు అయింది ఒక్క జాబ్ కేలండర్ అయినా వచ్చిందా.? . ఏటా డీఎస్సీ అన్నాడు. పెట్టాడా.పోతూ పోతూ డీఎస్సీ అన్నాడు. జగన్ వేలకోట్లు సంపాదించాలి. ఆయన పక్కునున్న దొంగలు వందల కోట్లు సంపాదించాలి. కానీ యువతకు మాత్రం ఐదు వేలు జీతం ఇచ్చే ఉద్యోగం కావాలి. మొన్నొక మంత్రిని చూశా హోటల్ సప్లై చేస్తూ యువతను కూడా అలాగే చేస్తానని చెప్పాడు. సరసమైన ధరలకే జగన్ గంజాయి వదిలాడు. ఎక్కడ బట్టినా గంజాయి దొరుకుతుంది. జె.బ్రాండ్స్ తీసుకొచ్చాడు. బ్రెజిల్ నుండి 25 వేల కేజీల డ్రగ్స్ విశాఖ పోర్టుకు తీసుకొచ్చారు. మన రాష్ట్రంలోని యువతంతా ఆలోచించాలి. మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యత నాది. వైసీపీని చిత్తుగా ఓడించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. 2018లో గ్రూప్ వన్ కు నోటిఫికేషన్ ఇచ్చాను. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక విధానాలను మార్చి డిజిటల్ మూల్యాంకనం చేపట్టారు. నిరుద్యోగులు పోరాడారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో మాన్యువల్ గా చేయాలని చెప్పింది. కానీ వీళ్ల మనుషులకు ఉద్యోగాలు ఇవ్వాలని మాన్యువల్ మూల్యాంకనం చేశారని కోర్టుకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో కోర్టు వాతలు పెట్టింది. ఎన్నో ఏళ్లు చదివి మీరు ముందుకు వెళ్తే ఈ ప్రభుత్వం పోస్టులు అమ్ముకుంది. జగన్ ను హెచ్చరిస్తున్నా. యువతను భవిష్యత్తును నాశనం చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు.

ఏపీ గతంలో పెట్టుబడులకు చిరునామా : ప్రపంచమంతా తిరిగి రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చా. అనంతజిల్లాకు కియా మోటార్స్ తెచ్చా. మనదగ్గర తయారైన కార్లు ప్రపంచమంతా తిరుగుతున్నాయి. వీళ్లు వచ్చాక జాకీ పరిశ్రమ వాటా అడిగి తరిమేశారు. అమర్ రాజా పరిశ్రమను కూడా వేధించి తెలంగాణకు తరిమేశారు. రాష్ట్రంలో వుట్టిన వ్యక్తులను కూడా పెట్టుబడులు పెట్టనీయడం లేదు. ఐదేళ్లలో రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి వచ్చిందా. ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా?. కియాకు 650 ఎకరాలు ఇచ్చి వేల ఉద్యోగాలు తెచ్చాం. 12 లక్షల కియా కార్లు రోడ్ల మీద తిరుగుతున్నాయి. 8 వేల ఎకరాలు లేపాక్షి భూములను నాలెడ్జ్ హబ్ కు తీసుకున్నారు. కానీ వాటిపై ఇప్పుడు జగన్ కన్ను పడింది. 10 వేల కోట్లు విలువ చేసే భూములను రూ.500 కోట్లకు కొట్టేయాలని చూశారు. భూములు కేటాయించి ఉద్యోగాలు నేను ఇస్తే స్కాములపైనే స్కాములు చేసిన వ్యక్తి జగన్. కుప్పం గ్రానైట్ ఎంతో పేరుగాంచింది. 5 ఏళ్లుగా వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. కేజీఎఫ్ తరహాలు గ్రానైట్ తవ్వి అమ్మేసుకుంటున్నారు. ఇక్కడే ఇలా జరిగితే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటి.?. గనులు, ఇసుక, బ్రైటీస్ లాంటి ఖనిజ సంపదనంతా దోచేశారు. ప్రజల ఆస్తి ప్రజలకే అందాలి. టెక్నాలజీ దుర్మార్గుల చేతుల్లోకి వెళితే అరిష్టం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. జగన్ ఇంట్లో కూర్చుని ఏమేమి రికార్డులు మార్చాలో వివరాలన్నీ రాసుకున్నారు. ఒంటిమిట్టలో సుబ్బారావుకు చెందిన 3 ఎకరాల భూమిని రాకార్డులు తారుమారు చేసి లాక్కున్నారు. దీంతో కుటుంబలో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని చంద్రబాబు ఆరోపించారు.

వైసీపీని యువత భూస్థాపితం చేయాలి : వైసీపీ మళ్లీ వస్తే మీ ఇంటి మీద కూడా మీకు హక్కులుండవు. నా మీద కేసుల మీద కేసులు పెట్టారు. నా జీవితంలో భయం అనేది ఎరగలేదు. గాడి తప్పిన పాలనను మళ్లీ గాడిలో పెడతా. మూడు పార్టీలు కలిశాక కొందరు అనుమాన పడుతున్నారు. ఎన్డీయేలో ఉన్నా, లేకున్నా మైనారిటీలకు న్యాయం చేసింది టీడీపీనే. ఉర్దూను రెండు భాషగా చేశాం. మైనారిటీ సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. నేను హజ్ హౌస్ లు కడప, విజయవాడలో నిర్మించా. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హన్ కింద రూ.50 వేలు ఆర్థికసాయం అందించింది. ఈప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపనైనా చేసింది. పార్లమెంట్ లో తెచ్చిన అన్ని పాలసీలకు వైసీపీ ముందుండి మద్దతు తెలిపింది. రాష్ట్రాన్ని బాగుచేయడానికే పొత్తు పెట్టుకన్నాం. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని చంద్రబాబు నాయుడు ఆరోపించారు.





## సీఎం జగన్ సమక్షంలో వైసీపీలోకి చేరికలు



విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే చాలా మంది నాయకులు వైసీపీలోకి వస్తున్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం వై.ఎస జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి విజయవాడ సెంట్రల్, తూర్పు నియోజక వర్గానికి చెందిన టీడీపీ, జనసేన ముఖ్య నాయకులు ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రూహుల్లా ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. జనసేన తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన రాము, గందూరి మహేష్, మాజీ కార్పొరేటర్ గందూరి మహేష్, మాజీ కార్పొరేటర్ నందెపు జగదీష్, మాజీ–కో ఆప్షన్ మెంబర్ కొక్కిలిగడ్డ దేవమణి, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ కోసూరు సుబ్రహ్మణ్యం (మణి), మాజీ డివిజన్ అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు లకి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సీఎం ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అన్నీ విధాలా సహకరించాలని కోరారు.

## యువతరానికి స్ఫూర్తి లావు శ్రీ కృష్ణ దేవరాయలు



గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : విలువలతో కూడిన రాజకీయాలతో యువతరానికి స్పూర్తిగా ప్రజాసేవకు అకుంఠిత దీక్ష అంకిత భావంతో ప్రజల మనసులు గెలుచుకున్న ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు భారీ మెజారిటీతో గెలవటం ఖాయమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. తెలుగు దేశం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటింపబడిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు ని గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థి గల్లా మాధవితో కలిసి గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, తెలుగు యువత సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఎంపి లావు శ్రీ కృష్ణ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలవటం ఖాయమని తెలుగు యువత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు చెరుకుపల్లి నాగరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్, గుంటూరు పశ్చిమ వాణిజ్య విభాగం అధ్యక్షులు తల్లం శేఖర్, తెలుగు యువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ, శొంఠినేని అనిల్, సింగు నాగ మల్లేశ్వరావు, బుల్లా కుమార్ బాబు,షేక్ రఫీ, శ్రీపతి రాంబాబు,శేషాద్రి సాంబశివరావు, పొత్తూరి వెంకటేశ్వర రావు, రాము పాల్గొన్నారు.

# పార్టీ నిర్వహణ అవసరాలకు పవన్ రూ.10 కోట్ల విరాళం

గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : జనసేన పార్టీ ఉన్నతి కోసం మొదటి నుంచి తన స్వార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తూ వస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి భారీ విరాళాన్ని అందించారు. తన పారితోషికం నుంచి ఎప్పటికప్పుడు పార్టీకే కాకుండా సామాజిక సేవలకు, అధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే ందుకు విరాళం ఇస్తుంటారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీ నిర్వహణ అవసరాల నిమిత్తం రూ.10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు గారి సమక్షంలో పార్టీ కోశాధికారి ఎ.వి.రత్నం కి విరాళం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడపించడానికి మోతీలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్య మానికి విరాళంగా ఇచ్చేవారు. ఆ రోజుల్లో తమ సొంత డబ్బును వెచ్చించిన తీరు గొప్పది. ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్తును సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జనసేన సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నా వంతుగా ఇప్పుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.10 కోట్లను అందజేస్తున్నాను. ఇది పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. జనసేన పార్టీ ప్రయాణానికి సగటు కూలి తన చిన్నపాటి సంపాదనలో రూ.వంద పక్కన పెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాడుతున్నారు. ఓ బెల్దారీ మేస్త్రి రూ.లక్ష విరాళం అందించారు. అలాగే పింఛను నుంచి వచ్చే సొమ్ములో కొంత భాగం పార్టీకి తమ వంతుగా పంపుతున్న సగటు మనుషులెందరో ఉన్నారు. వారంతా ఎన్నో ఆశలతో, ఆశయాలతో నిర్మించిన పార్టీ కోసం తమ వంతు సాయం అందిస్తున్నారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని, ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా దగ్గర ఉన్న డబ్బును పార్టీ కోసం అందిం చడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల వేళ ఈ డబ్బు పార్టీకి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తు న్నాన న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేం దర్ రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, పంచకర్ల సందీప్, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రజలకు బాదుడు లేని సంక్షేమం ఇస్తాం



గుంటూరు, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 దోచే ప్రభుత్వం వద్దని, ఆంక్షలు, బాదుడు లేని సంక్షేమం ఇస్తామని, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రూ.4 వేల పెన్షన్ ఇంటికే వస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల (గల్లా) మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 20వ డివిజన్ సంపత్ నగర్ లో జోన్ – 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు తాము పెన్షన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, పెరిగిన ధరలతో రెండుపూటలా భోజనం తినటం కూడా కష్టం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి గల్లా మాధవి వారికి భరోసానిస్తూ గతంలో పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని, దానిని గత పాలకులు రూ. 200 వరకు ఇచ్చేవారని, 2014లో చంద్రబాబు రూ 2000 చేసి ఆర్థికంగా అండగా నిలిచారని, నేడు మళ్ళీ 2000ను రూ. 4000 చేస్తానని చంద్రబాబు ప్రకటించటం హర్షణీయమని మాధవి తెలిపారు. రాష్ట్రంలో పేదల బంధువు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమే అని గల్లా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ,జనసేన నేతలు పాల్గొన్నారు.


# అనుమతులు పొందేందుకు 'సువిధ' పోర్టల్‌ను వినియోగించుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

వెలగపూడి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి పొందేందుకై 'సువిధ' పోర్టల్ ను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కోరారు. ఇందుకోసం 48 గంటలకు ముందుగానే సువిధ యాప్ ద్వారా లేదా నేరుగా సంబందిత రిటర్నింగ్ అధికారికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆన్లైన్ నామినేషన్లు, అఫిడవిట్ లను దాఖలు చేసేందుకు , ముందస్తు అనుమతులు మంజూరుకై ఆన్లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సుధా పోర్టల్ ను ఈసీఐ డిజైన్ చేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో నున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు అనుసరించాల్సిన విధి విధానాలు, ముందస్తుగా తీసుకోవాల్సిన అనుమతులను వివరించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్ తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బి.జె.పి., సిపిఐ (మార్కిస్టు), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీ, టిడిపి, వైఎస్సార్సీపి తదితర పార్టీలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు మంగళవారం నియోజక వర్గంలో స్థానిక 24వ డివిజన్ సీతారాంపురం ఏరియా తదితర ప్రాంతాల్లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్, తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్బంగా వెలంపల్లి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారన్నారు. ప్రజలందరూ మాకు మంచి దీవెనలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాలు ఇచ్చాం అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పార్టీల జెండాలు వేరైనా జగన్‌ను గద్దె దించడం ఒక్కటే అజెండా



● నేడు ఏపీ బీజేపీలో పలువురి చేరికలు ● మూడు పార్టీల కలయిక చారిత్రాత్మకం అని పురందేశ్వరి వ్యాఖ్యలు ● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రామరాజ్యం ఏర్పడుతుందని వెల్లడి ● రాష్ట్ర బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ, 'సూర్య' ప్రధాన ప్రతినిధి : విజయవాడలో పలువురు ప్రముఖులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగిస్తూ వైసీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నా, సీఎం జగన్ ను గద్దె దించాలన్నా మూడు పార్టీలు కలవాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందని, ఈ కూటమి త్రివేణి సంగమం వంటిదని అభివర్ణించారు. మూడు పార్టీల జెండాలు వేరైనా, అజెండా ఒక్కటేనని స్పష్టం చేశారు. బీజేపీ మద్దతుదారులు కూటమిలోని ప్రతి అభ్యర్థి గెలువు కోసం కృషి చేయాలని పురందేశ్వరి పిలుపునిచ్చారు. మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే ఏపీలో రామరాజ్యం సాకారమవుతుందని అన్నారు. ఏపీలో టీడీపీతో కలిసి వెళ్లాలని మా అధిష్ఠానం నిర్ణయించింది. అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించడమే కూటమి లక్ష్యం. అందుకే పొత్తు అనివార్యం అని మా పార్టీ పెద్దలు భావించారు.

ఏపీలో వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను తన అధీనంలోకి తీసుకుంది. పెద్ద ఎత్తున దొంగ ఓట్లు చేర్పించారు.

అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడ్డారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేశారు. సెక్రటేరియట్ ను తాకట్టు పెట్టకూడదని రాజ్యాంగంలో రాశారా? అని ఒక వైసీపీ నేత అంటున్నాడు.

జగన్... నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటాడు... వారికి ఆయన ఏమైనా న్యాయం చేశాడా? అని పురందేశ్వరి ధ్వజమెత్తారు. ఏపీ అభివృద్ధికి బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## హిందూపురం ఎంపీ, అసెంబ్లీ బరిలో ఇండిపెండెంట్‌గా స్వామి పరిపూర్ణానంద!

విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి :ఆధ్యాత్మిక గురువు, శ్రీపీఠం వ్యవస్థాపకులు స్వామి పరిపూర్ణానంద రానున్న ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. హిందూపురం లోక్ సభ, అసెంబ్లీ స్థానాల నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నట్టు తెలిపారు. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై ఆయన విమర్శలు గుప్పించారు. హిందూపురం బీజేపీ అభ్యర్థిగా బీజేపీ తన పేరును ఖరారు చేసిందని... అయితే, తనకు టికెట్ రాకుండా చంద్రబాబు చేశారని అన్నారు. కూటమిలో భాగంగా మైనార్టీ ఓట్లు ఎక్కడ పడవో అనే అనుమానంతో ఆ నిర్ణయం తీసుకుని ఉండొచ్చని చెప్పారు.

# చెంగిచెర్ల ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



● బాధ్యులపై కేసులను చేకపోవడం దురదృష్టకరం
● చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
● పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకూడదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:హోలీ సంబరాలు దేశవ్యాప్తంగా గల్లి నుంచి మొదలుపెట్టి పట్టణాల వరకు పెద్ద ఎత్తున జరుగుతాయని అయితే హైదరాబాద్ చింతపల్లి లో మాత్రం ముస్లింలు మితిమీరిన విధంగా ప్రవర్తించడం దురదృష్టకరమని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. చెంగిచెర్ల లో జరిగిన ఘటనపై ఆయన స్పందించారు.చెంగిచెర్లలో బస్తీ వాసులు మైక్ పెట్టుకుని హోలీ ఆడుతున్న సందర్భంలో కొంతమంది సంఘవిద్రోహ శక్తులు, గూండాలు ఆ ప్రజల మీద ఆకారణంగా దాడి చేసి మహిళలని కూడా చూడకుండా విచ్చలవిడిగా కొట్టడం జరిగిందన్నారు..పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేద్దామని వెళ్తే కంప్లైంట్ తీసుకున్నప్పటికీ కూడా పోలీస్ స్టేషన్ సమక్షంలోనే మళ్లీ వారి మీద దాడి చేస్తున్న కూడా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడమే కాకుండా ఎంక్వయిరీ పేరిట 24 గంటలు గడిచినప్పటికీ ఎవరిని అరెస్ట్ చేయకుండా ఆ ప్రాంతంలో ఆ ప్రజలపై భయానక వాతావరణం తీసుకువచ్చారు. చెంగిచెర్లలో అనేక సంవత్సరాలుగా కబేలా ఉండేది. బోన్స్ నుండి ఆయిల్ తీసే ఇల్లీగల్ దందా. నార్త్ ఇండియన్ తీసుకువచ్చి ఇక్కడ వ్యక్తులతో వాళ్లు కలిసి గిరిజన మహిళల పైన దాడి చేయటం అత్యంత జుగుప్సాకరమైనది. దీని మీద వెంటనే సమగ్రమైన ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులందరినీ కూడా నాన్ బెయిలబుల్ సెక్షన్ పెట్టి, హత్య నేరం కింద వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను, లేకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు

# శంఖారావం పూరిస్తాం



● సీఎం రేవంత్ రెడ్డి ● తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందని వెల్లడి
● కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుంది
● లోక్ సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందన్నారు.

కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు. తుక్కుగూడ సభలోనే జాతీయస్థాయి గ్యారెంటీలపై ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 స్థానాలు గెలుచుకోవాలని వ్యాఖ్యానించారు. మన 100 రోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండమని చెప్పారు. స్థానిక నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఎంపీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. చేవెళ్ల, మల్కాజ్గిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు ఒకదానితో మరొకదానికి సంబంధం ఉందన్నారు. ప్రధాని మోదీ తన పదేళ్ల కాలంలో తెలంగాణకు ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

గుజరాత్కు బుల్లెట్ రైలు తీసుకువెళ్తున్న మోదీ వికారాబాద్కు కనీసం ఎంఎంటీఎస్ కూడా తీసుకు రాలేదని విమర్శించారు.

సబర్మతి రివర్ ఫ్రంట్ను అభివృద్ధి చేసిన మోదీ.. మూసీ రివర్ ఫ్రంట్కు మాత్రం నిధులివ్వలేదన్నారు. అసలు ఏం చూసి మోదీకి ఓటు వేయాలి? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

## రానున్న రోజుల్లో పెరగనున్న ఎండలు

### తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మార్చి నెల మొదలు కాకముందునుంచే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. ఇక, రానున్న రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలున్నట్లు భారత వాతావరణ శాఖ చెబుతోంది. ఈ విషయంపై ఐఎండీ ప్రజలకు హెచ్చరికలు కూడా జారీ చేసింది. మొన్నటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అకాల వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉదయం ఏడు నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ క్రమంలో తెలంగాణలోని పలు జిల్లాలకు అరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మార్చి 27 నుంచి మార్చి 29 వరకు తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెదపల్లిలో జిల్లాల్లో రానున్న రోజుల్లో విపరీతమైన ఎండలు ఉండబోతున్నాయని, ఈ రోజుల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రేవు అంటే మార్చి 27న కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ను ప్రకటించారు. మార్చి 28వతేదీన వీపరీతమైన వేడిగాలులు కొనసాగుతాయని అధికారులు అన్నారు. ఒక్క సోమవారం నాడే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అన్నారు. నల్గొండలోని తిమ్మాపూర్, భద్రాద్రి కొత్తగూడెంలోని సుజాతనగర్లో మార్చి 25న 40.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. హైదరాబాద్లోని షేక్పేటలో అత్యధికంగా 39.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఇక, రానున్న ఐదురోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. తూర్పు, దక్షిణ తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ, మహబూబ్నగర్, భద్రాద్రి, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబ్నగర్, నారాయణపేట వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దని అన్నారు.

# తీహార్ జైలుకు కల్వకుంట్ల కవిత

● కవితకు రిమాండ్ విధించిన కోర్టు
● తీహార్ జైలుకు తరలించాలని ఆదేశం
● బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ కోర్టు
● కవితకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు



ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భారీ షాక్ తగిలింది. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. ఈ నాటి విచారణ సందర్భంగా ఆమె పిటిషన్ పై తీర్పును కాసేపు రిజర్వ్ లో ఉంచిన కోర్టు కాసేపటి క్రితం తీర్పును వెలువరించింది. ఆమెకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తీర్పును వెలువరించింది. ఆమెను తీహార్ జైలుకు తరలించాలని పోలీసులను ఆదేశించింది. కాసేపట్లో కవితను తీహార్ జైలుకు పోలీసులు తరలించనున్నారు. కోర్టు తీర్పుతో బీఆర్ఎస్ శ్రేణులు షాక్ కు గురయ్యారు. మరోవైపు, కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1న పూర్తి విచారణ జరుపుతామని కోర్టు తెలిపింది. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని, తనకు మధ్యంత బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కవిత కోరారు. అయితే, ఆమె విన్నపాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. ఇంకోవైపు, కవితను మరో 15 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరినప్పటికీ... ఆమెకు కోర్టు రిమాండ్ విధించడం గమనార్హం. రిమాండ్ లో ఉన్న కవితను ఈడీ తమ కస్టడీకి కోరే అవకాశం ఉంది.

కవిత విజ్ఞప్తిని తిరస్కరించిన కోర్టు

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ కస్టడీ నిన్నటితో ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో ఆమెను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ప్రవేశపెట్టింది. ఆమె కస్టడీని పొడిగించాలని కోర్టును ఈడీ కోరింది. మరోవైపు తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలన్న కవిత పిటిషన్ పై కోర్టు విచారణ జరిపింది. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయనితనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్లో కవిత కోరారు. ఈ పిటిషన్పై తీర్పును కోర్టు రిజర్వ్లో ఉంచింది

తీహార్ జైల్లో కవితకు వెసులుబాటు కల్పిస్తూ కోర్టు ఆదేశాలు

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం కొన్ని వెసులుబాట్లు కల్పించింది. కవిత విజ్ఞప్తి మేరకు ఈ వెసులుబాట్లు ఇచ్చింది. ఈ మేరకు తీహార్ జైలు సూపరింటెండెంట్కు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కవితకు ఇంటి భోజనం తెచ్చుకోవడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. అలాగే జైల్లో పడుకోవడానికి మంచం, పరుపు, చెప్పులు, బట్టలు, దుప్పట్లు, పుస్తకాలను స్వయంగా ఏర్పాటు చేసుకోవడానికి కూడా కోర్టు అనుమతి ఇచ్చింది. కవితకు న్యాయస్థానం ఈరోజు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

## ఫోన్ ట్యాపింగ్ ద్వారానే

## నాడు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారానే అరెస్ట్ చేశారని బీజేపీ మెదక్ లోక్ సభ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దీనిని బట్టి 2014 నుంచే ఫోన్ ట్యాపింగ్లు జరిగినట్లుగా అర్థమవుతోందన్నారు. ఆయన మంగళవారం మీడియాతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాట్లాడుతూ... టెలిఫోన్ల ట్యాపింగ్ మీద చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినప్పుడు డీజీపీ, ఎస్ఐబీ చీఫ్ ఎవరున్నారో కూడా చూడాలన్నారు. ఈ వ్యవహారంలో అధికారులను కూడా క్షమించకూడదని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి ముద్దాయిగా కేటీఆర్, రెండో ముద్దాయిగా హరీశ్ రావు, మూడో ముద్దాయిగా సిద్దిపేట మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చాలని డిమాండ్ చేశారు. అసలు నిందితులను ముద్దాయిలుగా చేర్చకపోతే కేసు పూర్తి కాదన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాపింగ్ చేసే అధికారం ఎవరికీ లేదన్నారు.

# రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు లేరు



● వెంట్రుక కూడా పీకలేవ్: కేటీఆర్ తీవ్ర ఆగ్రహం ● కిషన్ రెడ్డి కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా
● కుర్కురేలు పంచడం, లిఫ్టు ప్రారంభించడం తప్ప కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శ
● లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని వ్యాఖ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు వెంట్రుక కూడా పీకలేవ్ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సికింద్రాబాద్ లోక్ సభ పరిధి ముఖ్య నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... ఈ అయిదేళ్ల కాలంలో కిషన్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్పేట నుంచి కాలేరు వెంకటేశ్ను ప్రజలు గెలిపించారన్నారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచి.. కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారన్నారు.

కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి చేసిన గొప్ప పనులు మూడంటే మూడు చేశారని విమర్శించారు. కరోనా వస్తే చాలామంది అన్నదానాలు చేశారని, అంబులెన్స్ లు ఇచ్చారనీ, కిషన్ రెడ్డి మాత్రం కుర్కురేలు పంచారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, కిషన్ రెడ్డి సీతాఫల్మండి రైల్వే స్టేషన్లో రెండు లిఫ్టు ప్రారంభించారని, నాంపల్లిలో సింటెక్స్ ట్యాంకులు ప్రారంభించారని ఎద్దేవా చేశారు. మూసీకి వరద వస్తే కిషన్ రెడ్డి రూపాయి తేలేదని విమర్శించారు.

కనీసం అంబర్పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తి కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ఇటీవల బైరామల్గూడలో ప్రారంభించిన ఫ్లైఓవర్ మనం కట్టించిందే అని చెప్పారు. కిషన్ రెడ్డికి ఓటేయాలని ఎవరైనా చెబితే అంబర్పేట ఫ్లైఓవర్ చూసి రమ్మనాలని సూచించారు. కిషన్ రెడ్డి ఇష్టంవచ్చినట్లు నోరు పారేసుకోవద్దని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఏవైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ పదేళ్లు దేశానికి మోదీ ఏం చేశారని చెప్పడానికి కిషన్ రెడ్డి వద్ద ఏమీ లేదన్నారు.

బీజేపీలోకి జంప్ అవడం ఖాయం రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు.. వెంట్రుక కూడా పీకలేవని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి తన ముఠాతో బీజేపీలోకి జంప్ అవడం ఖాయమని... ఇది రాసిపెట్టుకోవచ్చునని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి 40 లోక్ సభ స్థానాలు దాటే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. తాను మాట్లాడే ప్రతి మాటకు రేవంత్ రెడ్డి స్పందిస్తుంటాడని కానీ బీజేపీలోకి వెళతావనే తన ఆరోపణకు మాత్రం స్పందించడం లేదన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుబంధు ఇవ్వడం లేదన్నారు..ఫోన్ ట్యాపింగ్ అంటూ లీకులు ఇస్తున్నాడు ఏదైనా జరిగితే విచారణ చెయ్ తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకో ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికలకు డబ్బుల కోసం రైస్ మిల్లర్లను, బిల్డర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అందరినీ బెదిరిస్తూ ఢిల్లీకి రూ.2,500 కోట్లు జమ చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

## రిజర్వాయర్లలో నీటి లభ్యత పుష్కలం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్, మర్చి 26 :: గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఏ విధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

**Public Notice**

**CAUTION !!**

This is to notify that there is only one authorised franchise salon of Marie Claire Paris in Kokapet area of Hyderabad having its address at : Survey no.156, Shop no : 214, 2nd floor, Kokapet One complex, Gandipet Junction, Mandal Narsingi, Gandipet, Hyderabad, Telangana- 500075. Ph : 72079 78574.

Any other Salon/s with the brand name of "Marie Claire Paris" in Kokapet area is/are unauthorised and illegal and is operating with intention to mislead the consumer. General Public is advised not to deal or undertake any transaction with any unauthorised Marie Claire Paris salon and the same shall be at the sole risk of the party/person dealing with such unauthorised salon.

Issued in Public interest by B2C Network LLP (Exclusive Licensee for Marie Claire Paris Salons & Academies in India)

# బిఆర్ఎస్ పాలనలో పెచ్చరిల్లిన అవినీతి

● రైతు సమస్యలు, నాటి పారుదల ప్రాజెక్ట్లపై చర్చకు సిద్ధమా ● హరీష్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్, మార్చి 26: రైతు సమస్యలు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్చించడానికి సిద్ధమా అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకు ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి సవాల్ విసిరారు. సమయం, తేదీ, వేదిక ఏదో చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్ లో మంగళవారం ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, శంకర్, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. పంట నష్ట పరిహారం ఇవ్వకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామన్న హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి జూపల్లి ఖండించారు.

అసలు సినిమా ముందుందని, బీఆర్ఎస్ హాయంలో జరిగిన అవినీతిని బయటపెడతామని, మీ తప్పులన్నీ బయట పెట్టాక తలకాయ ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. హరీష్ రావు సచివాలయాన్ని ముట్టడిస్తామని అంటున్నారని... గత పదేళ్లలో రాష్ట్ర ఖజానాను బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారనిఇప్పుడు చేసేదేం లేక సచివాలయం ముట్టడిస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. రాయలసీమకు నీళ్ళు తరలించుకుపోతుంటే గుడ్లు అప్పగించి చూసారని, కొత్త ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేదని... పాత ప్రాజెక్ట్ ల నిర్వహణను గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. పది సంవత్సరాల్లో ఎప్పుడైనా పంట నష్టానికి పరిహారం ఇచ్చారా? ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమాను అమలు చేశారా ? అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే హరీష్ రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని, అసలు బీఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి అన్నది మీరు కాదా? రైతులకు వరి వేయద్దని చెప్పి.... ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వరి వేసింది ఎవరో అందరికీ తెలిసిందే అనీ చెప్పారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పంట నష్టంపై సీయం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, పంట నష్టంపై సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. నివేదిక రాగానే రైతులకు ఎకరానికి రూ. 10 వేల నష్ట పరిహానం చెల్లిస్తామని, వచ్చే వాన కాలం సీజన్ నుంచి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. అన్నదాతల కష్టాలు, కడగండ్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాపమేనని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగలేదని, గత పదేండ్లలో 6, 651 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మేడి గడ్డ ప్రాజెక్ట్ కుంగుబాటు మీ పాపం కదా?, వర్షం కాలం సీజన్ లో అధికారంలో ఉంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా ? మరి ప్రాజెక్ట్ ల్లో నీళ్లు ఎందుకు నింపలేకపోయారని నిలదీశారు. ప్రతీ నీటిని బొట్టును ఒడిసి పడితామని చెప్పి... సకాలంలో ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేదన్నారు. కట్టిన ప్రాజెక్ట్ లు కూడా కూలీ పోయే పరిస్థితులు ఉన్నాయని, పాలమూర్ - రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆదరబాదరగా పాలమూర్ - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని, కానీ ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేకపోయారని, పాలమూర్ - రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఇవాళ దక్షిణ తెలంగాణ ఎడారిగా మారి ఉండేది కాదని, నీటిపారుదల ప్రాజెక్ట్ లే కాదు ఏ ఒక్క హామీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని వివరించారు.రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి... చిప్ప చేతికి ఇచ్చి వెళ్ళిపోయారని, అయినా సీయం రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పుతారని అన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశారు.

### 28న జింఖానా మైదానంలో హునార్ మహోత్సవం ప్రారంభం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈనెల 28న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో హూనార్ క్రాఫ్ట్, క్యూజన్ మరియు మ్యూజిక్ మహోత్సవం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.. 28వ తేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు ఈ మహోత్సవంలో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుండి ఎగుమతి చేసిన హ్యాండీక్రాఫ్ట్స, హ్యాండ్లూమ్ ప్రత్యేకమైన వివిధ రకాల ఉత్పత్తుల తో పాటు వివిధ దేశాలు రాష్ట్రాలకు చెందిన తిను బండారాలను వంటకాలను కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళా ప్రదర్శన కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనకు వచ్చే వారందరికీ ఉచిత ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు.

Repco Home Finance

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**వరంగల్ బ్రాంచ్ : డోర్ నెం. 1-7-871/1, 1వ అంతస్తు, వినాయక ప్లాజా, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, హంటర్ రోడ్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ - 506 001.**

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కింద సంతకం చేయబడినవారు భద్రతా ఆసక్తి (అమలు)లోని 9వ నిబంధనతో చదవండి. రూల్స్, 2002 **రుణగ్రహీతను** పిలుస్తూ **23-11-2023** తేదీన **డిమాండ్ నోటీసు** జారీ చేసింది: **రుణగ్రహీత: శ్రీ లింగాల రమేష్,** S/o, లింగాల రాజయ్య H.No.47-5-1029/B, అయ్యప్ప కాలనీ, ఆరేపల్లి, వరంగల్ - 506 006 **ఇంకా వద్ద:** ఇం.నం.7-2-20, మచిలీబజార్, హన్మకొండ, వరంగల్ - 506 001. తెలంగాణ. **ఇంకా వద్ద:** M/s సాయి టెంట్ హౌస్ ఇం.నం.3-7-13/1, గుడిబండల్, హన్మకొండ, వరంగల్(అర్బన్) 506 001. **సహ రుణగ్రహీత I: శ్రీమతి లింగాల స్వప్న,** W/o. లింగాల రమేష్ H.No.47-5-1029/B, అయ్యప్ప కాలనీ, ఆరేపల్లి, వరంగల్ - 506 006. **ఇంకా వద్ద:** ఇం.నం.7-2-20, మచిలీబజార్, హన్మకొండ, వరంగల్ - 506 001. తెలంగాణ. **హామీదారు: శ్రీమతి జయశ్రీ.ఎ,** D/o, కేశవ రావు అల్లం, ఇం.నెం.22-8-85/2/1, 2వ డాక్టర్స్ కాలనీ, బాలాజీ నగర్, వరంగల్ - 506 002. **అలాగే ఇక్కడ** : ఎగ్జామినర్, అసిస్టెంట్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్ట్, పార్కల్ 506 164. 23-11-2023 నుండి **రుణ ఖాతా నం. 2181860000483** ద్వారా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ.14,14,335/-** తిరిగి చెల్లించడానికి మరియు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలని నోటీసులో పేర్కొనడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన అధికారాలను ఉపయోగించి స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. అతనిపై పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం **మార్చి 21, 2024**న పేర్కొన్న నిబంధనలలోని 8వ నిబంధనతో చదవబడింది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత హామీదారు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-1-7-871/1 , 1వ అంతస్తు, వినాయక ప్లాజా, డోర్ నం.1-7-871/1, 1వ అంతస్తు, వినాయక ప్లాజా, ఎదురుగా, వరంగల్ పబ్లిక్ స్కూల్, హంటర్ రోడ్, హన్మకొండ, వరంగల్, తెలంగాణ- 506 001. 19-03-2024** నుండి **లోన్ ఖాతా** నం. **2181860000483** ద్వారా **రూ.14,96,491/-** మొత్తానికి తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని అందిస్తున్నాము, దీని ప్రకారం, సురక్షిత రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షితమైన ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత రుణదాత మీరు టెండర్ చేస్తారు.

**ఆస్తి వివరణ:** మట్వాడ రెవెన్యూ గ్రామం, మట్వాడ రెవెన్యూ గ్రామం, అయ్యప్ప స్వర్ణి దేవాలయం సమీపంలో రెవెన్యూ పహాణి 208/A/1, 209 మరియు 210 ప్రకారం సర్వే నెం.208లో ప్లాట్ నెం.1 మరియు 16 భాగంలో నివాస భవనం యొక్క మొత్తం ముక్క మరియు పార్సిల్ వరంగల్ (Mdl), వరంగల్ జిల్లా మొత్తం విస్తీర్ణం 146.44 చదరపు గజాలు లేదా 122.43 చ. మీటర్లు (ప్లాట్ నెం.1లో 102.00 చ. గజాలు, ప్లాట్ నెం.16లో 44.44 చ.గజాలు), గ్రేటర్ వరంగల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తూర్పు: ఇతరుల ప్లాట్, పశ్చిమం: ప్లాట్ నెం.2 మరియు 30 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.16 భాగం, దక్షిణం: 30 అడుగుల రోడ్డు.

తేది : 21-03-2024

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# రఘునందన్ రావు పనిమంతుడు అయితే దుబ్బాకలోనే గెలిచేవాడు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెదక్ బీజేపీ అభ్యర్థి రఘుందన్ రావు పనిమంతుడు అయితే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచే గెలిచేవారని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మెదక్ లోక్ సభ నియోజకవర్గం ముఖ్య నేతలతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో మెదక్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలు క్రమంగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఆ తర్వాత మాట మార్చిందని విమర్శించారు. మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అన్నారు.
లోక్ సభ ఎన్నికల్లో వారికి ఓట్లు అడిగే అర్హత లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 38 మంది ఆటో డ్రైవర్లు, 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
రేవంత్ రెడ్డి కేబినెట్లో ముస్లింలకు మంత్రి పదవి దక్కలేదని విమర్శించారు. బీజేపీ ఇప్పటి వరకు 157 మెడికల్ కాలేజీలు ఇచ్చిందని కానీ తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదన్నారు.
రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ రాదని స్వయంగా రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారు. పైగా ప్రధాని మోదీని బడే భాయ్ అంటూ సంబోధిస్తున్నారని గుర్తు చేశారు.

# ఈడీ కస్టడీ నుంచే
# కేజ్రీవాల్ రెండో ఆదేశాలు..



● ఢిల్లీ ఆరోగ్య మంత్రి వెల్లడి ● అరెస్టును నిరసిస్తూ ఆప్ ప్రధాని నివాసం ముట్టడి

ఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్నారు. అయితే, అక్కడి నుంచే ఆయన పాలన సాగిస్తుండటం చర్చనీయాంశమైంది. కస్టడీ నుంచి ఆయన ఇచ్చిన ఆదేశాలపై ఈడీ దర్యాప్తు చేపట్టగా.. ఇదే సమయంలో తాజాగా సీఎం మరోసారి ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. మంగళవారం ఉదయం లాకప్ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశాలు జారీ చేసినట్లు ఆప్ నేత, ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ వెల్లడించారు. మొహల్లా క్లినిక్లలో ఉచిత ఔషధాల కొరత ఉండకుండా చూసుకోవాలని సీఎం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆరోగ్య మంత్రి తెలిపారు. కస్టడీలో ఉన్నప్పటికీ సీఎం ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నారు అని పేర్కొన్నారు. ఇటీవల ఆయన నీటి సమస్య నివారణ కోసం సహచర మంత్రి ఆతిశీకి నోట్ ద్వారా ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని ఈడీ తీవ్రంగా పరిగణించింది. కస్టడీ సమయంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న కేజ్రీవాల్కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని దర్యాప్తు సంస్థ చెబుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకొనేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆతిశీని ప్రశ్నించే అవకాశముంది.

**మోదీ నివాసం ముట్టడికి పిలుపు.. :** ఇదిలా ఉండగా కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలను తీవ్రం చేసింది. మంగళవారం ప్రధాని మోదీ నివాసం ముట్టడికి పిలుపునిచ్చింది. దీనికి అనుమతి ఇవ్వని పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. పీఎం నివాసానికి వెళ్లే రహదారుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ గురువారం (మార్చి 28) వరకు కోర్టు ఆయనకు కస్టడీ విధించింది.

# కడిగిన ముత్యంలా బయటికి వస్తా : ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టయి ప్రస్తుతం ఈడీ విచారణ ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణం నుంచి బయటపడే పరిస్థితులు కనిపించడం లేదు. రోజురోజుకు ఆమెపైన ఈడి ఉచ్చు బిగిస్తున్నట్టు కనిపిస్తుంది. ఏ కోర్టుకు వెళ్లినా కవితకు చుక్కెదురే అవుతోంది.
అయినప్పటికీ కవిత తాను కడిగిన ముత్య లా బయటకు వస్తానని, ఈడీ తనను కావాలని ఈ రాజకీయ కేసులో ఇరికించింది అని సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఈడి కస్టడీ ముగియడంతో రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ప్రవేశ పెట్టేటప్పుడు కోర్టు ప్రాంగణంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.
తాను ఎలాంటి తప్పు చేయలేదని, కడిగిన ముత్యంలా తాను బయటకు వస్తానంటూ కవిత పేర్కొన్నారు. తనపై పెట్టింది మనీలాండరింగ్ కేస్ కాదని, ఇది పొలిటికల్ ల్యాండరింగ్ కేసు అంటూ కవిత వ్యాఖ్యానించారు.



తాత్కాలికంగా తనను జైల్లో పెడతారేమో కానీ తన ఆత్మస్థైర్యాన్ని మాత్రం ఏ మాత్రం దెబ్బ తీయలేరని కవిత స్పష్టం చేశారు.
అంతేకాదు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసిన కవిత ఈ కేసులో ఒక నిందితుడు ఇప్పటికే బీజేపీలో చేరారని, మరో నిందితుడికి బిజెపి టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఇక మూడో నిందితుడు బిజెపికి 50 కోట్ల రూపాయల ఎన్నికల బాండ్ల రూపంలో విరాళంగా ఇచ్చాడని కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో తాను అప్రూవర్ గా మారేది లేదని ఆమె తేల్చి చెప్పారు.
ఇది తప్పుడు కేసని, క్లీన్ గా బయటకు వస్తానని జై తెలంగాణ అంటూ కవిత నినాదాలు చేస్తూ కోర్టు హాల్లోకి వెళ్లారు. ఇక మరోవైపు కూడా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ అంటూ కవితకు మద్దతుగా నినాదాలు చేస్తూ కనిపించారు. ఇదిలా ఉంటే ఈడి కస్టడీ ముగిసిన తర్వాత రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టిన కవితను కోర్టు రిమాండ్ కు తరలించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో కవితను తీహార్ జైలుకు అధికారులు తరలించారు.

### దానం నాగేందర్ పై అనర్హత కోసం
## సుప్రీంకోర్టుకు కూడా వెళ్తాం: కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ తరవున గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ అన్నారు. గెలిపించిన ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ లో చేరారని విమర్శించారు. మూడు నెలల్లోనే ఖైరతాబాద్ కు ఉప ఎన్నిక వస్తుందని చెప్పారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ను గెలిపించి, దానం నిర్ణయాన్ని తప్పని నిరూపిస్తారని అన్నారు. దానం నాగేందర్ పై అసెంబ్లీ స్పీకర్ కు ఫిర్యాదు చేశామని... ఫిర్యాదుపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానంను అనర్హుడిగా ప్రకటించాలని అన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దానంను అనర్హుడిగా ప్రకటించేలా చేస్తామని చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రావడం, ఉండటం ముఖ్యం కాదని... పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండే నాయకుడే నిజమైన నాయకులవుతారని అన్నారు. ఓటు వేసిన కార్యకర్తలను దానం వెన్నుపోటు పొడిచారని, పార్టీ మారి ఆయన తప్పు చేశారని అన్నారు.



# ఫలించిన ముఖ్యమంత్రి కృషి

● తెలంగాణలో రైల్వే రంగానికి మహర్దశ ● ఇక శరవేగంగా ఖమ్మం- గద్వాల పనులు
● మరిన్ని ప్రతిపాదనలతో త్వరలో ఢిల్లీకి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు భారతీయ రైల్వే శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రాబోతున్నట్లు వెల్లడించింది. డోర్నకల్-గద్వాల మధ్య నిర్మాణం చేపట్టనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ మార్గం ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల్ జిల్లాలను కలువుతుంది. నిర్మాణానికి అవసరమైన సర్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం నల్గొండ జిల్లాలోని మోతె మండలంలో సర్వే జరుగుతోంది. డోర్నకల్ నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్గూడెం మీదుగా మోతె మండలంలోని కొత్తగూడెం మీదగా పనులు నడుస్తున్నాయి.కొత్తగూడెం, తుమ్మలపల్లి గ్రామాలవద్ద రోడ్ పాసింగ్ ను గుర్తించి మార్కింగ్ చేశారు. ఫైనల్ సర్వే కోసం గతేడాది రూ.7.40 కోట్లను మంజూరు చేశారు. డోర్నకల్–గద్వాల మార్గం 296 కిలోమీటర్లు ఉంటుంది. నిర్మాణానికి రూ.5330 కోట్ల వ్యయం కానుంది. ఈ మార్గం పూర్తయితే దక్షిణ తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ మరింత విస్తరిస్తుంది. కూసుమంచి, పాలేరు, మోతె, సూర్యాపేట, భీమారం, నల్గొండ, నాంపల్లి, కల్వకుర్తి, నాగర్కర్నూల్, వనపర్తి వంటి ప్రధాన ప్రాంతాలను ఈ మార్గం కలపనుంది.
నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు పర్యాయాలు రైల్వేలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, సురక్షిత ప్రయాణం కావడంతో ప్రజలంతా రైలు ప్రయాణాలకే మొగ్గుచూపుతున్నారు. అమృఎత్ భారత్ పేరుతో స్టేషన్లను ఆధునికీకరిస్తుండటంతోపాటు కొత్త రైళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. రోజురోజుకు ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో అదనపు రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ ఎక్కువవుతోంది. దీన్ని నివారించేందుకు అదనపు లైన్ల ఏర్పాటుతోపాటు కొత్త రైల్వే లైన్లు నిర్మించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. అందులో భాగంగానే తెలంగాణలో డోర్నకల్–గద్వాల్ మధ్య 296 కిలోమీటర్ల మేర కొత్త లైను అందుబాటులోకి రాబోతోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి కొత్త రైల్వే లైన్ నిర్మాణం పట్ల సానుకూలత ప్రదర్శించడం విశేష.రెండున్నర దశాబ్దాలుగా ఈ రైల్వే లైన్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషితో ఒక కులికి రావడం విశేషం ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికొన్ని నూతన రైల్వే లైన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు త్వరలోనే ఢిల్లీ పర్యటనలో దీనికి సంబంధించి ఒక స్పష్టతను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తాజాగా కొత్త రైల్వే తాజాగా కొత్త రైల్వే లైన్ కు సంబంధించి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు కృఎతజ్ఞతలు తెలియజేశారు.

# గత సర్కారు పాపం-బాధితులకు శాపం

● నిర్దిష్టమైన ఫిర్యాదులతో క్యూ కడుతున్న జనం ● బెంబేలెత్తుతున్న ఖాకీలు
● దన్నుగా నిలిచిన నేతలు ● పోలీసు యంత్రాంగానిది పలాయన మంత్రమేనా!
● పార్లమెంటు ఎన్నికలవేళ టిఆర్ఎస్‌కు అప్రతిష్ఠ

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: గత బిఆర్ స్ ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు బాధితులకు శాపంగా మారాయి. ఫోన్ టాపింగ్ లతో కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేయడంతో పాటు బిజెపి నేతలను సైతం పోలీస్ అధికారులతో వేధించిన సంఘటన ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మార్పు వచ్చిందని చెప్పాలి. గత ప్రభుత్వ సహాయం లో జరిగిన అక్రమ వ్యవహారాలపై ఆదేశాలు జారీ చేయడంతో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. పిసిసి అధ్యక్షునిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి నే టార్గెట్ చేస్తూ ఆయన నివాసానికి దరిదావుల్లో ఓ ఇంట్లో ఫోన్ టాపింగ్ పాల్పడంతో పాటు ఇతర రాజకీయ ప్రముఖుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ఇంతేగాక ఇతర వ్యవహారాల్లో సైతం టాస్క్ ఫోర్స్, హైదరాబాద్ సిసిఎస్ పోలీసుల పేరుతో పలు ప్రైవేటు వ్యాపారాలు, సినీ ప్రముఖులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారిని టార్గెట్ చేస్తూ ఫోన్ టాపింగ్ కు పాల్పడి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ప్రభుత్వ మారడంతో బంజారా హిల్స్ కు చెందిన వడ్డేవల్లి శరన్ చౌదరిని అక్రమ కేసులో ఇరికించి చిత్రహింసలు పెట్టి 50 లక్షల రూపాయలు తీసుకొని ఇబ్బందులు పెడితే ఆయన విదేశాలకు వెళ్లిపోయిన సంఘటన తెరపైకి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో డిఎస్పీ ప్రణీత్ రావును అరెస్టు చేసి విచారించడంతో తీగ లాగితే డొంక కదిలిన చందంగా అసలు విషయాలు బయటపడుతున్నాయి. ఇబ్రహీంపట్నం డిఎస్పీగా పని చేసిన ఉమామహేశ్వరరావు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని సంబంధంలేని కేసులో ఇరికించి యాభై లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేగాక వీరికి వ్యతిరేకవర్గమైన వారి వద్ద రెండు కోట్ల రూపాయలు తీసుకొని న్యాయం చేయాల్సింది పోయి అన్యాయం చేశారని ఆరోపణలు ఉన్నాయి.

మరోవైపు ఏకంగా
బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టాస్క్ ఫోర్స్ డిసిపి, సిసిఎస్ ఎసిపిలు వేధించారని సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేవల్లి శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నవుడు తనను అక్రమంగా నిర్బంధించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేర ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారని, మరో 50 లక్షల నగదును తీసుకున్నారంటూ
బంజారాహిల్స్ లో ఉండే వ్యాపారి శరన్ చౌదరి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. 2023, ఆగస్టు 21న తాను కార్యాలయానికి వెళుతుండగా సివిల్ దుస్తుల్లో వచ్చి అడ్డుకున్న కొందరు తాము పోలీసులమని చెప్పి సీసీఎస్ కు తీసుకెళ్లారు. సిసిఎస్ ఏసీపి ఉమా మహేశ్వర్ రావు తాను పలువురి నుంచి అక్రమంగా డిపాజిట్ లు సేకరించినట్టు కేసు నమోదుచేసి బెదిరించారు.
అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు.
బలవంతంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేరు మీద ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపారు. ఈ విషయమై మాజీ మంత్రి టిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి శరణ్ చౌదరి తనకు ఎవరో తెలియదని ఖండించారు. మరోవైపు శరణ్ చౌదరి తెలియదంటూనే బిజెపి నాయకుడని కేసుల మూలంగా అతని బిజెపి నుండి సస్పెండ్ చేశారని తెలపడం విశేషం. ఇదిలా ఉండగా సిసిఎస్ ఏసిపి ఉమామహేశ్వరరావు తనను రెండు రోజులపాటు అక్రమంగా నిర్బంధించి తన కుటుంబ సభ్యులను 50 లక్షలు ఇవ్వాలని బెదిరించి తన స్నేహితుడు 50





ఇచ్చిన తర్వాత వదిలి పెట్టినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యగా ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు పోలీసులను తన వద్దకు పంపి బెదిరించి పిటిషన్ ను ఉపసంహరించుకునేలా చేశారని ఫిర్యాదులు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. దీనిపై పూర్తి విచారణ జరిపించి న్యాయం చెయ్యాలని సీఎంను కోరారు. ఇది మీడియాలో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గత ప్రభుత్వ హయాంలో పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి సెటిల్మెంట్లు చేసిన విషయాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడానికి క్యూ కడుతున్నారు. దీంతో గత ప్రభుత్వంలో అక్రమంగా వసూలు చేసిన అధికారుల క్రింది స్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఫిర్యాదు చేస్తున్న బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం దన్నుగా నిలవడంతో పోలీసు అధికారులకు తిప్పలు తప్పేలాలేదు. మరోవైపు పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ రాష్ట్రంలో జరుగుతున్న ఫోన్ ట్యాంపరింగ్ వ్యవహారం, అవినీతి అధికారుల బాగోతాలు బయటపడడం బిఆర్ఎస్ పార్టీకి రుచించలేని నిజమని చెప్పాలి. అధికారులపై ఎంక్వయిరీ జరిగి భవిష్యత్తు ఎలా ఉంటుందో వారు ఊహించుకుంటేనే ప్రశ్నార్థకంగా మిగిలిందని చెప్పాలి.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

● ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్‌లో ఉగ్ర ఘాతుకం
● ఇస్లామాబాద్ నుంచి దసు వెళుతున్న చైనా ఇంజనీర్లు
● పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో చైనా కాన్వాయ్‌ను ఢీకొట్టిన వైనం
● ఆరుగురు మృతి... మృతుల్లో ఒకరు పాకిస్థానీ డ్రైవర్



పెషావర్... పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్ లో చోటు చేసుకున్న ఈ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు మృఎత్యువాత పడ్డారు. మరణించినవారిలో ఐదుగురు చైనా జాతీయులు ఉన్నారు. ఇస్లామాబాద్ నుంచి దసు ప్రాంతంలోని తమ క్యాంపునకు చైనా ఇంజినీర్ల బృఎందం వెళుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్ లోని బిషమ్ తెహ్సిల్ వద్ద చైనా ఇంజినీర్ల కాన్వాయ్ వెళుతుండగా, ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఐదుగురు చైనా ఇంజినీర్లు, వారి వాహనం డ్రైవర్ గా ఉన్న ఓ పాకిస్థానీ జాతీయుడు మరణించినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, పేలుడు ధాటికి చైనా ఇంజినీర్ల వాహనం రోడ్డు పై నుంచి పక్కనే ఉన్న ఓ గోతిలోకి ఎగిరిపడిందని, అనంతరం మంటల్లో చిక్కుకుందని పోలీసులు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్థాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చైనా పౌరులు మృఎతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వ్యతిరేక శక్తులు ఎన్నటికీ పాకిస్థాన్–చైనా స్నేహాన్ని దెబ్బతీయలేవని జర్దారీ ఉద్ఘాటించారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన చేయలేదు.

### ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై
## తొలిసారి స్పందించిన ఎర్రబెల్లి

● ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదన్న మాజీ మంత్రి
● అరెస్ట్ అయిన ప్రణీత్‌రావుతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ
● పార్టీ మారాలంటూ తనపై ఒత్తిడి ఉందని వ్యాఖ్యలు
● రాజకీయ కుట్రలో భాగంగానే ఆరోపణలన్న ఎర్రబెల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృఎష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై వస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు స్పందించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావుతో తనకు పరిచయమే లేదని పేర్కొన్నారు. అయితే, ఆయన బంధువులు మాత్రం తమ ఊళ్లోనే ఉన్నారన్న విషయం మాత్రం తనకు తెలిసిందన్నారు. అసలు ఈ కేసులోకి తనను ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రబెల్లితో తనకు సంబంధం లేదని విచారణలో స్వయంగా ప్రణీత్రావే చెప్పారని గుర్తు చేశారు. పార్టీ మారాలంటూ తనపై ఒత్తిడి ఉందని, రాజకీయ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా, ఒత్తిడి తీసుకొచ్చినా పార్టీ మారేది లేదని తేల్చి చెప్పారు. తనపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్న శరణ్ చౌదరిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నాయని దయాకర్రావు తెలిపారు.

# కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ వంద రోజుల పాలనలో ఆదర్శవంతమైన పాలన అందించిన తెలంగాణ ప్రభ్యత్వాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్ లో జరిగిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా కెసిఆర్ అనేక అభివృఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో విద్యుత్, నీటి కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచిందని విమర్శించారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కార్యకర్తలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, పార్లమెంట్ ఎన్నికలలో సమిష్టిగా పని చేసి సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పద్మారావు గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా త్రాగునీటిని సరఫరా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు పంవుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలను వంద రోజులలో అమలు చేస్తామని చేయలేదని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రజల పక్షాన ప్రభుత్వం పై పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని హెచ్చరించారు.

# కవితపై తప్పుడు కేసు బనాయించారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించి విచారించిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఆమెకు ఏ మాత్రం సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపడం తీవ్ర విచారకరం, దురదృఎష్టకరమన్నారు.కవితను జైలుకు పంపడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో మంగళవారం తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు.కవిత బెయిల్ పిటీషన్ ఏప్రిల్ 1న విచారణకు వస్తుందని తెలిపారు.మహానేత కేసీఆర్,ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఇలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడదని స్పష్టం చేశారు.లోకసభ ఎన్నికల్లో లబ్దిపొందాలని బీజేపీ ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నదని, అటువంటివాటిని తమ తెలంగాణ ప్రజలు భగ్నం చేస్తారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ పట్ల తమకు అపారమైన గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉందని,కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఉన్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
27 మార్చి 2024




● నిన్న ముస్లింలతో చంద్రబాబు ఇఫ్తార్ విందు ● రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం కావాలని చంద్రబాబు వెల్లడి ● అందుకే పొత్తు కుదుర్చుకున్నామని వెల్లడి ● ఈ రోజు సారు నాలుక మడతపెట్టేశారన్న రోజా

# బీజేపీ కోరితేనే పొత్తుకు ఒప్పుకున్నాడట : రోజా

విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి :టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో నిన్న ముస్లింలతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరం... మనమేమీ వెళ్లలేదు, వాళ్లే వచ్చారు కాబట్టి ఈ పొత్తు పెట్టుకున్నాం అని వివరించారు. దీనిపై ఏపీ మంత్రి రోజా విమర్శనాస్త్రాలు సంధించారు. అబ్బా... బీజేపీ కోరితోనే తాను పొత్తుకు ఒప్పుకున్నాడట. కుప్పంలో మైనారిటీ నాయకులతో జరిగిన మీటింగ్ లో చంద్రబాబు ఈ విధంగా సెలవిచ్చారు. నిజానికి బీజేపీతో పొత్తు కోసం దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ తో కలిసి ఢిల్లీలో పడిగాపులు కాసింది అందరికీ తెలుసు. ఈ రోజు సారు నాలిక మడతపెట్టారు. వినేవారు ఉంటే ఎన్ని కథలైనా అల్లుతాడు అంటూ రోజా ఎద్దేవా చేశారు. అంతేకాదు, చంద్రబాబు వ్యాఖ్యల వీడియోను కూడా ఆమె పంచుకున్నారు.

# వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

అమరావతి, 'సూర్య' ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి రోజురోజుకు వైఎస్సార్‌సీపీ లోకి వలసలు పెరుగుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో వివిధ జిల్లాలకు చెందిన నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజంపేట టీడీపీ ఇంచార్జి గంటా నరహరి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గంటాకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్యకు కూడా పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు. విజయవాడకు చెందిన పలువురు టీడీపీ మాజీ కార్పొరేటర్లు, జనసేన నాయకులు సైతం వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ సమక్షంలో గండూరి మహేష్, నందెపు జగదీష్ (మాజీ కార్పొరేటర్లు), కొక్కిలిగడ్డ దేవమణి (మాజీ కోఆప్షన్ మెంబర్), కోసూరు సుబ్రహ్మణ్యం (మణి) టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ, గోరంట్ల శ్రీనివాసరావు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బత్తిన రాము (జనసేన విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంఛార్జి) వైఎస్సార్‌సీపీలో కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ ఈస్ట్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, పార్టీ నేతలు పాల్గొన్నారు. విశాఖపట్నంకు చెందిన పలువురు సీనియర్ నాయకులు సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జి.వి.రవిరాజు (సీనియర్ నాయకులు), బొగ్గు శ్రీనివాస్, బొడ్డేటి అనురాధలకు (జనసేన నాయకులు) పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు సీఎం వైఎస్ జగన్. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి, గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ నార్త్ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే. రాజు పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్ సమక్షంలో సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వేనాటి రామచంద్రరెడ్డి– సూళ్ళూరుపేట, మస్తాన్ యాదవ్ –వెంకటగిరి, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి, గొరకపూడి చిన్నయ్యదొర తదితరులు వున్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వెంకటగిరి వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో జైభారత్ నేషనల్ పార్టీ మాజీ అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్యదొర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, పెద్దాపురం వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు పాల్గొన్నారు.





## స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వాలంటీర్ల జీవితాలు మారుస్తాం



కుప్పం, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : జగన్ పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత అల్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏటా జాబ్ కేలండర్ అంటూ నిలువునా ముంచారని మండిపడ్డారు. ఐదేళ్లుగా ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు యువత అగ్రస్థానంలో ఉండాలనేదే తన కోరిక అని అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా యువతతో చంద్రబాబు సమావేశమయ్యారు.ఏపీలో గ్రూప్–1 పోస్టులను ఇష్టారీతిన కావాల్సిన వారికి ఇచ్చారని ఆరోపించారు. వైసీపీ నాయకులు సర్వే నంబర్లు మార్చి సామాన్యుల నుంచి భూములు లాక్కుంటున్నారు. కుప్పంలోనే నన్ను బెదిరిస్తున్నారు. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి?రాష్ట్రంలో ఖనిజ సంపద దోచేస్తున్నారు. మద్యం, గంజాయి విక్రయించి డబ్బు సంపాదిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో జే బ్రాండ్ మద్యాన్ని అరికడతాం. యువతలో సామాజిక స్పృహ, సామాజిక భాధ్యత ఉండాలి. రాష్ట్రాన్ని కాపాడాలనే మూడు పార్టీలు కలిసి మీ ముందుకు వచ్చాయి. జెండాలు మూడు.. అజెండా మాత్రం ఒక్కటే. రాష్ట్రంలో పాలనను మళ్లీ గాడిన పెట్టే బాధ్యత నాది. ఐటీని ప్రోత్సహించి యువతకు కొత్త దారి చూపించా. టెక్నాలజీ దుర్మార్గుల చేతిలో పడితే ప్రమాదకరం. పారదర్శకంగా జరగాల్సిన టెండర్లలోనూ అవకతవకలకు పాల్పడుతున్నారు. భవిష్యత్తులో వర్క్ ఫ్రమ్ హోమ్ తీసుకొస్తాం. అన్ని మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు నిర్మిస్తాం. మేం వచ్చాక ప్రతి నియోజకవర్గానికి విజన్ తయారు చేస్తాం. వాలంటీర్లు నెలకు రూ.30వేల నుంచి రూ.50వేలు సంపాదించుకునేలా చేస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వాలంటీర్ల జీవితాలు మారుస్తామని చంద్రబాబు ప్రకటించారు.

# వైసీపీ దిగిపోతేనే ప్రజలు సుఖంగా ఉంటారు

## పార్టీలో చేరిన వైసీపీ నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు ఆహ్వానం

కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు నాయుడు సమక్షంలో నియోజక వర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు మంగళవారం టీడీపీలో చేరారు. శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కేవీఆర్ కల్యాణ మండపంలో మంగళవారం వీరంతా చేరగా కండువా కప్పి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు 'మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలుస్తుంది. వైసీపీకి ఓటు వేస్తే ఏమవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. వైసీపీ దిగిపోతేనే ప్రజల సుఖంగా ఉంటారు. వైసీపీ ఓడిపోవడం ఖాయం. మీ అభివృద్ధి సంక్షేమాన్ని రాజకీయాలే నిర్ణయిస్తాయి. దానికి తగ్గ నాయకులను ఎన్నుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. ఒక్క ఛాన్స్ తో జగన్ ప్రజలకు మరణ శాసనం రాశారని అన్నారు. చేరిన వారిలో పీఈఎస్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఆశాలత, రిటైర్డ్ సీఐ రాజేంద్ర, శాంతిపురం నాయకులు ప్రకాష్ స్వామి, జరుగు ఎంపీటీసీ అభ్యర్థి జనార్ధన్, హేమాద్రి, కొత్తపేట వాసు, కొత్తపేట్ నాగరాజు, డా.సోహైల్, సవిత, మానవ హక్కుల సంఘం నాయకులు జలపతి, భాస్కర్, దుబాయ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ ప్రచారం : కుప్పంలోని బాబు నగర్ లో బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ ప్రచారంలో భాగంగా మంగళవారం చంద్రబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక అమలు చేయబోయే సూపర్–6 పథకాలను గురించి మహిళలకు వివరించారు. ఈ ప్రభుత్వంలో తాము పడుతున్న ఇబ్బందుల గురించి చంద్రబాబు వద్ద మహిళలు ఏకరవుపెట్టారు. ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. టీడీపీకి అనుకూలమన్న ఉద్దేశ్యంతో తమ పెన్షన్లు తొలగించారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుందని, రెండు నెలలు ఓపిక పట్టాలని సూచించారు. అకారణంగా లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం నిలిపేసిన సంక్షేమ పథకాలను తిరిగి అందిస్తామని భరోసా ఇచ్చారు.



## సకల జన సంక్షేమమే జగనన్న లక్ష్యం



విజయవాడ, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని పేదలు, వ్యాపారులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు. ఇలా సకలజనుల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సమాన ప్రాధాన్యత ఇస్తూ ఐదేళ్లు పాలన సాగించారని తెలిపారు. తన సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి ఆసిఫ్ మంగళవారం గొల్లపూడి మహాత్మాగాంధీ హోల్ సే కమర్షియల్ మార్కెట్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వ్యాపారి, ముఠా కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు పరుచూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి వైసిపి ఎంపీ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

● కుమార్తెకు మాడుగుల ఎమ్మెల్యే సీటు ● సిట్టింగ్ ఎంపీకి సీటు నిరాకరించిన జగన్
● ఇప్పటికే బిజేపి అభ్యర్థిగా సీఎం రమేశ్ పేరు ఖరారు

అనకాపల్లి : అనకాపల్లి లోక్‌సభ స్థానానికి అభ్యర్థి పేరును వైఎస్సార్‌సీపీ ప్రకటించింది. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడిని బరిలో నిలుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 175 ఎమ్మెల్యే, 24 ఎంపీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించిన వైఎస్సార్‌సీపీ.. అనకాపల్లి ఎంపీ సీటు ఒక్కదానినే పెండింగ్‌లో ఉంచింది. బీసీ అభ్యర్థికే ఇస్తామని ఇప్పటికే ప్రకటించారు. అభ్యర్థిని తాజాగా ప్రకటించారు. బూడి ముత్యాల నాయుడు కొప్పుల వెలమ సామాజిక వర్గం. ప్రస్తుతం మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయనకు సిట్టింగ్ స్థానంలోనే ఎమ్మెల్యే టిక్కెట్ ఖరారు చేశారు. అయితే ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంతో మాడుగుల స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లి అనురాధను ఎంపిక చేశారు. అనకాపల్లి ఎంపీ స్థానికి ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా గత ఎన్నికల్లో డాక్టర్ బీవీ సత్యవతి విజయం సాధించారు. ఇటు సామాజికంగా, అటు ఆర్థికంగా బలమైన ఎలమంచిలి మునిసిపల్ ఛైర్‌పర్సన్ పి.రమాకుమారి పేరును మొదట హైకమాండ్ పరిశీలించింది. అయితే పొత్తులో భాగంగా అనకాపల్లి నుంచి బీజేపీ పోటీ చేస్తుందని కూటమి పార్టీలు ప్రకటించడంతో వైసీపీ అధి ష్ఠానం ఇక్కడ ఒక్కచోట మాత్రమే అభ్యర్థిని ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థిని బట్టి తమ అభ్యర్థిని నిర్ణయంచాలని అనుకున్నారు. తాజాగా బీజేపీ విడుదల చేసిన జాబితాలో సీఎం రమేశ్ పేరును ఖరారు చేశారు. దీంతో అదే సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ఎంపీగా బరిలోకి దింపే ఆలో చనలో వైసీపీ పెద్దలు వున్నట్టు సమాచారం. వైసీపీ సీనియర్ నేత, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని ఎంపీగా పోటీ చేయించాలని చివరికి నిర్ణయించారు మంత్రి కుమార్తె, కె.కోటపాడు జడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధను మాడుగుల ఎమ్మె ల్యే అభ్యర్థిగా పోటీకి అవకాసం ఇవ్వడంతో ఆయన అంగీకరించారు. అనకాపల్లి ఎంపీ స్థానంలో వెలమ వర్గానికి మంచి ఓటు బ్యాంక్ ఉంది. ఈ కారణంగా సీఎం రమేష్ కడపకు చెందిన నేత అయినా అనకాపల్లిలో పోటీకి ఆసక్తి చూపించారు. కొప్పుల వెలమ వర్గానికి చెందిన బూడి ముత్యాలనాయుడును రంగంలోకి దింపడంతో.. ఆసక్తికర పోరు సాగుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**వేరే వర్గానికి ఇస్తే గట్టి పోటీ ఉంటుందన్న అభిప్రాయం**

నిజానికి గవర లేదా కావు వర్గానికి సీటు ఇస్తే.. .వైసీపీకి అడ్వాంటేజ్ ఉంటుందని భావించారు. అయితే అనూహ్యంగా కొప్పుల వెలమ అభ్యర్థినే నిలబెట్టాలని డిసైడ్ అయి.. ఉపముఖ్యమంత్రిని రంగంలోకి దించారు.



## వంద రోజుల పాలనలో ఆక్రందనలే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అన్నిరకాలుగా లబ్ధి పొంది అధినేత కేసీఆర్, పార్టీ ఇబ్బందుల్లో ఉన్న కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన చేవెళ్ళ ఎంపీ రంజితడ్డిని చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల గొంతుకగా, జడ్పీ ఛైర్మన్గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎంతో సేవ చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ను కసితో, బాధ్యతతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని మోసం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని సూచించారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నాహక ప్రక్రియలో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, ఎగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్, నార్సింగి, శంషాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమమే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు దోహదపడుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలను కేసీఆర్, కేటీఆర్లు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు రాజధాని, నగర శివారు ప్రాంతాల్లో అన్ని సీట్లలో బీఆర్ ఎస్కు పట్టం కట్టారని గుర్తుచేశారు. గత పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో, సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 100 రోజుల్లోనే రైతాంగం, ప్రజానీకం ఎన్ని అగచాట్లు పడుతున్నారో అందరికీ తెలుసన్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేకపోయినా కేవలం కేసీఆర్ దయతో, బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో కారు గుర్తుపై చేవెళ్ల ఎంపీలుగా గెలిచిన కొండా విశ్వేశ్వరరెడ్డి, రంజితడ్డి పార్టీ ఫిరాయించారన్నారు. పార్టీకి మోసం చేసిన వారిద్దరే ఇప్పుడు బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్కు ప్రత్యర్థులుగా బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారని తెలిపారు. తనను గెలిపించిన బీఆర్ఎస్ పార్టీపై, కేడర్పై నమ్మకం లేదని, ప్రజలు మన పార్టీ వైపు లేరని భావించి కాంగ్రెస్లోకి వెళ్లి మరలా పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ రంజితడ్డికి ఓటు దెబ్బతో గట్టి గుణపాఠం చెప్పాల్సిన గురుతర బాధ్యత పార్టీ కేడర్పై ఉందన్నారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో అన్నివిధాలా అందరికీ ఆమోదయోగ్యుడైన బడుగు, బలహీన వర్గాల నేత కాసాని జ్ఞానేశ్వర్ ను ప్రతి కార్యకర్త ఛాలెంజ్గా తీసుకొని కష్టపడి పని చేసి గెలిపించుకోవాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో 96 బీసీ కులాలను ఏకం చేసి వారి హక్కుల కోసం అహర్నిషలు క్రషి చేస్తూ అన్నివర్గాలను గుండెలో పెట్టుకొని అందరివాడుగా, రాజకీయ అజాత శత్రువుగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్కు చేవెళ్ల పార్లమెంటు ఓటర్లు మద్దతు తప్పనిసరిగా ఉంటుందన్నారు. చేవెళ్ల పార్లమెంటుపై వరుసగా మూడోసారి గులాభీ జెండా ఎగరడం ఖాయమని, బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా ఒక్కటై తమ నేత జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుంటే పార్లమెంటులో బీసీల గొంతుకగా పనిచేస్తారని సబితారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అవినీతి పేరిట కేసీఆర్ను, ఆయన కుటుంబాన్ని బద్నామ్ చేయడమే పనిగా పెట్టుకుందని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నిషానా లేకుండా చేస్తానని ముఖ్యమంత్రి రేవంతడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతు బంధు, కళ్యాణ లక్ష్మి లాంటి ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకంలోనూ కేసీఆర్ కనిపిస్తారని పేర్కొన్నారు.




# బడా నేతల గుండెల్లో రైళ్లు

● రట్టవుతున్న ఫోన్ టాపింగ్ గుట్టు ● కీలక దశలో దర్యాప్తు ● పోలీసు అధికారుల పాత్రపై స్పష్టత
● ఇక బిఆర్ఎస్ నేతల వంతు?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ కేసు పెను ప్రకంపనలు సృష్టిస్తున్నది. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు విచారణను ఎదుర్కొంటున్నారు పలువురిని అరెస్ట్ కూడా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో విచారణలో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులతో పాటు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో పలువురు మంత్రులు మరియు రాజకీయ పార్టీల నేతల ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఈ వ్యవహారం పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనలు సైతం సృష్టిస్తున్నది. మరి కొద్ది రోజుల్లో పలువురు రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరమీదకి రానున్నాయి. వారిపై కూడా కేసులు నమోదు చేసే దిశగా పోలీస్ యంత్రాంగం ఉన్నత స్థాయిలో కసరత్తు ప్రారంభించింది .దీనికి సంబంధించి పొలిటికల్ క్లియరెన్స్ కూడా తీసుకునే యోచనలో దర్యాప్తు చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఉండడం గమనార్హం.ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో స్పెషల్ ఇంటిలిజన్స్ బ్యూరో డీఎస్పీ , మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేయడం జరిగింది. అదువులో ఉన్న ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ టాపింగ్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఆ దిశగానే ఈ కేసులో ప్రమేయం ఉన్న ఎంతటి పెద్దవారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సంకేతాలను రేవంత్ రెడ్డి ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంలో మొదటి నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి. ప్రభాకర్‌రావు కోసం పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రభాకర్ రావును అదువులోకి తీసుకోగలిగితే కీలకమైన రాజకీయ నాయకుల పేర్లు బహిర్గతం అయ్యే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.ఆ దిశగానే ఇప్పుడు దర్యాప్తు బృందం ఫోకస్ పెట్టింది.కింగ్ పిన్ అయిన ప్రభాకర్ రావును అదువులోకి తీసుకోగలిగితే ఈ కేసుకు సంబంధించి స్పష్టత వస్తుందని పోలీసు అధికారులు అంచనాకు వచ్చారు. అయితే ప్రభాకర్ రావు అమెరికాలో ఉండటంతో పోలీసులకు దర్యాప్తును కొనసాగించడం ఇబ్బందిగా మారుతున్నదని తెలుస్తోంది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు కొందరు పోలీస్ ఉన్నతాధికారులతో టచ్ లో ఉన్నట్టు తెలుస్తోంది.క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని,జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ప్రభాకర్ రావు పేర్కొన్నట్టు ఒక కథనం వెలుగులోకి వచ్చింది. ఇదిలా ఉండగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌రావు పై కేసు నమోదైన తర్వాత ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్రావు ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు,డిస్కుల నుంచి సమాచారాన్ని పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు అనధికారిక సమాచారం. ముఖ్యమంత్రి ఉన్నత స్థాయిలో ఆదేశాలు ఇచ్చిన పరిస్థితుల్లోనే దర్యాప్తు అధికారులు స్వేచ్ఛగా తమ పని కానిస్తున్నారు.ఈ వ్యవహారం వెనక భారత రాష్ట్ర సమితికి చెందిన కీలక నేత ఒకరు ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు కావడం మరో విశేషం. ఆయన ఆదేశాలతో నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ఫోన్ టాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఇప్పటికే ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రావు అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.

**తర్జనభర్జన** : ఇదిలా ఉండగా ఫోన్ టాపింగ్ కేసులో మొదటి నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు పై ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులను పోలీసు యంత్రాంగం జారీ చేసింది. ఇప్పటికే దర్యాప్తు కీలక దశకు చేరుకుంది .కేసులో సూత్రధారుల పేర్లు బయటకు రావాలంటే ప్రభాకర్ రావును అదువులోకి తీసుకునేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు .విదేశాలలో ఉన్న అధికారిని ఏ విధంగా అదువులోకి తీసుకోవచ్చు అనే దిశగా కసరత్తు ప్రారంభించారు. దీనికోసం న్యాయనిపుణులను కూడా సంప్రదిస్తున్నారు. చట్టాలను తిరగదోడుతున్నారు. ప్రభాకర్ రావు పట్టుబడిన పక్షంలో కనీసం ఐదు నుంచి పదిమంది భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు ఈ కేసులో ఇరుక్కునే సూచనలు స్పష్టం గా ఉన్నాయి. దీంతో అప్పుడు అధికారాన్ని చెలాయించిన ప్రముఖ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అనూహ్యంగా ఎదురైన ఈ గండం నుంచి ఏ విధంగా గట్టెక్కాలనే తరునోపాయాలను వారు అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది.





# ఏపీలో ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం

## ప్రజల్లోకి చంద్రబాబు, జగన్, పవన్

## సిద్ధం అంటే సంసిద్ధం అంటూ ప్రచారం షురూ



**ఒకవైపు సీఎం జగన్.. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ ముగ్గురూ ఒకేసారి ప్రజల మధ్యకు వచ్చేందుకు సిద్ధం అంటున్నారు. హేమాహేమీ లీడర్లు ముగ్గురూ ఒకేసారి ఎన్నికల ప్రచార రంగంలోకి అడుగుపెడుతున్నారు. దీంతో వచ్చే 15-20 రోజులు రాష్ట్రంలో ప్రచార పండగే.. కార్యకర్తల కోలాహలమే కనిపించనుంది. ప్రధాన పార్టీల అధినేతలు. సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ ముగ్గురూ మూడు వైపుల నుంచి ప్రచార రంగంలోకి దిగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావారణం మరింత వేడెక్కనుంది. ఎన్నికలకు రెండు నెలల సమయం దొరకడంతో ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాయి పార్టీలు. అనుకోని వరంలా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు.. ప్రతిక్షణం విలువైనదిగా భావిస్తున్న పార్టీలు పక్కా వ్యూహాన్ని రూపొందిస్తున్నాయి. ఇప్పటికే మూడు పార్టీలూ ఒక దఫా ప్రచారాన్ని ముగించాయి. అయితే షెడ్యూల్ విడుదల తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న నేతలు.. నోటిఫికేషన్ వచ్చేలోగా మరోసారి రాష్ట్రాన్ని చుట్టేసేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు.**

## ప్రజాగళం పేరుతో ప్రజల్లోకి చంద్రబాబు

సార్వత్రిక ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సిద్ధమవుతున్నారు. ప్రజాగళం పేరుతో సభలు, రోడ్ షోలు నిర్వహించనున్నారు. బుధవారం నుంచే ఈ యాత్రకు చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారు. ఈ నెల 27 నుంచి 31 వరకు చంద్రబాబు వరుసగా పర్యటించనున్నారు. రోజుకు మూడు నుంచి నాలుగు నియోకజవర్గాల్లో ప్రజాగళం పేరుతో నిర్వహించనున్న యాత్రలో భాగంగా మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు బుధవారం ఉదయం 9.30గంటలకు పలమనేరు నుంచీ ప్రజాగళం పర్యటన మొదలు పెట్టనున్నారు. తొలిరోజు పలమనేరుతో పాటు పుత్తూరు, మదనపల్లెల్లో కూడా పర్యటించనున్నారు. బుధవారం కుప్పం నుంచీ పలమనేరు చేరుకుని ఉదయం ప్రజాగళం తొలి బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడ నుంచీ రోడ్డుమార్గాన పుత్తూరు పట్టణం చేరుకుని మధ్యాహ్నం 3 గంటలకు రోడ్‌షో అనంతరం బహిరంగసభల్లో పాల్గొంటారు. అనంతరం పుత్తూరు నుంచీ హెలికాప్టర్‌లో మదనపల్లె చేరుకుని రాత్రి 7 గంటలకు జరిగే బహిరంగసభలో పాల్గొంటారు.ప్రజాగళం బహిరంగసభ విజయవంతానికి నగరి టీడీపీ ఇంఛార్జి గాలి భానుప్రకాష్‌తో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాలైన జీడీనెల్లూరు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేదు అసెంబ్లీ సెగ్మెంట్ల ఇంఛార్జులు, అభ్యర్థులు డాక్టర్ థామస్, పులివర్తి నానీ, బొజ్జల సుధీర్‌రెడ్డి, కోనేటి ఆదిమూలం కృషి చేస్తున్నారు. భారీ జనసమీకరణపై వీరంతా దృష్టి పెట్టారు. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యాక జిల్లాలో అధినేత పాల్గొంటున్న తొలి బహిరంగసభ కావడంతో దీన్ని పార్టీ నేతలు, శ్రేణులు ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నాయి. దీంతో తొలి బహిరంగసభను నభూతో అన్న రీతిలో నిర్వహించేందుకు పార్టీ నేతలు శ్రమిస్తున్నారు 31న కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో పర్యటించనున్నారు. సోమ, మంగళవారాల్లో ఆయన తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటిస్తారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ సైతం ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీల నేతల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ రెండు పార్టీలు రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఇరు పార్టీల అభ్యర్థులను ఖరారు చేశాయి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతుండగా, వైసీపీ మరోసారి ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. ఎన్నికలకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు ఇప్పటికే వైసీపీ సిద్ధం పేరుతో భారీగా బహిరంగ సభలను నిర్వహించింది. నాలుగు భారీ సభలు నిర్వహించిన తరువాత వైసీపీ కాస్త గ్యాప్ ఇచ్చింది వైసీపీ అధినేత సీఎం జగన్మోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం నుంచి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. సీఎం జగన్ మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు సిద్ధమవుతుండగా, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరుతో ఎన్నికల పోరుకు సన్నద్ధమవుతున్నారు. ఇద్దరు నేతలు ఒకేరోజు ప్రజల్లోకి వెళుతుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ రెండు పార్టీలు రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఇరు పార్టీల అభ్యర్థులను ఖరారు చేశాయి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతుండగా, వైసీపీ మరోసారి ఒంటరిగానే బరిలోకి దిగుతోంది.

## మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్ర

ఎన్నికలకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు ఇప్పటికే వైసీపీ సిద్ధం పేరుతో భారీగా బహిరంగ సభలను నిర్వహించింది. నాలుగు భారీ సభలు నిర్వహించిన తరువాత వైసీపీ కాస్త గ్యాప్ ఇచ్చింది. మళ్లీ బుధవారం నుంచి సీఎం జగన్ ప్రజల్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇడుపులపాయలో బుధవారం ప్రారంభం కానున్న బస్సు యాత్ర 21 రోజులపాటు కొనసాగి ఇచ్ఛాపురంలో ముగియనుంది. సీఎం జగన్ బుధవారం ఉదయం 10.56 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి ఇడుపులపాయకు చేరుకుని రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద ప్రార్థనలు చేస్తారు. అనంతరం బస్సు యాత్రను ప్రారంభిస్తారు. తొలిరోజు బస్సు యాత్ర కడప పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జరగనుంది. ఇడుపులపాయ నుంచి వేంపల్లి, వీరపురాయనిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు చేరుకుని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి మీదుగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. గురువారం నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బస్సు యాత్ర జరగనుంది. సిద్ధం సభలు జరిగిన నాలుగు పార్లమెంట్ నియోకజవర్గాలు మినహా మిగిలిన 21 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర సాగనుంది. .తాజాగా ఫ్యాన్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేము సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేసెందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నిర్వహించిన సిద్ధం సభలు క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఇదే ఊపును కొనసాగించేందుకు వైసీపీ అధినేత మరో ముఖ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు సిద్ధమయ్యారు. సిద్ధం సభలు జరిగిన ప్రాంతాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాలు కవర్ అయ్యేలా బస్సు యాత్ర రూట్ మ్యాప్‌ను వైసీపీ ముఖ్య నేతలు సిద్ధం చేశారు. గతంలో ఓదార్పు యాత్ర జరిగిన తీరును తలపించేలా మేమంతా సిద్ధం యాత్ర ఉండబోతుందని స్పష్టం చేస్తున్నారు.



## 30 నుంచి పవన్ ప్రచారం

జనసేనాని పవన్ కల్యాణ్ సైతం ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. ఆయన పోటీచేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచే ఎలక్షన్ క్యాంపెయిన్‌కి శ్రీకారం చుట్టనున్నారు. వారాహి వాహనం నుంచి పవన్ ప్రచారం చేస్తారని... పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయనున్నారు. శ్రీపాద వల్లభుడు జన్మించిన ప్రాంతం నుంచే ఎన్నికల శంఖారావానికి ప్రచారం ప్రారంభించాలని పవన్ నిర్ణయించినట్లు సమాచారం. తొలి రోజు శ్రీ పురూహూతిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రచారంలో భాగంగా మండలాల వారీగా కీలక నేతలతో సమావేశం అవుతారు. స్థానికంగా ఉండే మేధావులతో కూడా పవన్ మాట్లాడనున్నారు. 31న ఉప్పాడ సెంటర్లో వారాహి యాత్ర నిర్వహించి, అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఏప్రిల్ 1న పార్టీలోకి చేరికలు ఉంటాయి. ఆయా నేతలను పవన్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తారు. అనంతరం నియోజకవర్గంలోని మేధావులతో సమావేశమై.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తారు. ఇలా మూడు రోజులపాటు పవన్ కల్యాణ్ పిఠాపురంలోనే బస చేయనున్నారు. మూడు రోజుకు అక్కడే ప్రచారం చేసి తర్వాత మిగతా నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారు.

## అనుమతులు తప్పనిసరి



ఈ క్రమంలో ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా కొత్తరూల్స్ తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించే స్టార్ క్యాంపెయినర్లు, స్టేట్ వైడ్ నాయుకులతోపాటు వీడియో కవరేజ్, వాహనాల అనుమతులను ప్రధాన ఎన్నికల అధికారి వద్ద తీసుకోవాలి. పార్టీల ప్రచార సామాగ్రికి కూడా అనుమతులు తప్పనిసరి. సభలు, సమావేశాలకు 48 గంటల ముందు ఎన్నికల అధికారుల వద్ద అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది





## ప్రీతి జింటా చేసిన తప్పు ఇప్పుడు వాళ్లకు వరంలా మారింది

ఈ సారైనా టైటిల్ను సాధించాలని పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ 17వ సీజన్లో కసిగా బరిలోకి దిగింది. తొలి మ్యాచ్లో ఘన విజయంతో సీజన్ను శుభారంభం చేసింది. కానీ రెండో మ్యాచ్లో ఓటమిపాలైంది. సోమవారం బెంగళూరు వేదికగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్లో నాలుగు వికెట్ల తేడాతో పంజాబ్ పరాజయాన్ని చవిచూసింది.తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 176 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ (45; 37 బంతుల్లో) టాప్ స్కోరర్. శశాంక్ సింగ్ (21★; 8 బంతుల్లో) దూకుడుగా ఆడాడు. అనంతరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 19.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లి (77; 49 బంతుల్లో) అర్ధశతకంతో సత్తాచాటాడు. ఆఖర్లో దినేశ్ కార్తీక్ (28★; 10 బంతుల్లో), మహిపాల్ లోమ్రర్ (17★; 8 బంతుల్లో) మెరుపు ఇన్నింగ్స్తో జట్టును గెలిపించారు. అయితే పంజాబ్ 176 పరుగులు చేసిందంటే దానికి కారణం శశాంక్ సింగ్. 19 ఓవర్లకు పంజాబ్ స్కోరు 156/6 మాత్రమే. కానీ ఆఖరి ఓవర్లో శశాంక్ చెలరేగాడు. అల్జారీ జోసేఫ్ వేసిన ఈ ఓవర్లో రెండు సిక్సర్లు, ఓ బౌండరీ బాదాడు. మొత్తంగా 20 పరుగులు పిండుకున్నాడు. అయితే ఐపీఎల్ వేలంలో శశాంక్ను పంజాబ్ కింగ్స్ పొరపాటుగా తీసుకోవడం గమనార్హం.వేలంలో పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా తప్పు చేసింది. మరో శశాంక్ సింగ్కు బదులుగా 32 ఏళ్ల శశాంక్ను తీసుకుంది. రూ. 20 లక్షలకు కొనుగోలు చేసింది. అతడిని సొంతం చేసుకున్న అనంతరం పంజాబ్ కింగ్స్ తమ పొరపాటును గ్రహించింది. ఆ తర్వాత పరువు పోకుండా ఈ శశాంక్ సింగ్ కూడా తమ టార్గెట్ లిస్ట్లో కూడా ఉన్నాడని కవర్ చేసింది.అయితే అప్పుడు ప్రీతి జింటా చేసిన తప్పు ఇప్పుడు వాళ్లక వరంలా మారింది. శశాంక్ ఫామ్లో ఉండటం వాళ్లకు సానుకూలాంశంగా మారింది. హిట్టర్లు లివింగ్స్టోన్, సామ్ కరన్, జితేశ్ శర్మ సత్తాచాటలేకపోయినా శశాంక్ జట్టును ఆదుకున్నాడు. వన్ మ్యాన్షోతో జట్టుకు పోరాడే స్కోరు అందించాడు.

# శివమ్ దూబే విధ్వంసం - రఫ్ఫాడించిన రచిన్ రవీంద్ర





ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గుజరాత్ టైటాన్స్తో జరుగుతున్న మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ 207 పరుగుల భారీ లక్ష్యం నమోదు చేసింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 206 పరుగులు చేసింది.

శివమ్ దూబే( 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్లతో 51) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. రుతురాజ్ గైక్వాడ్(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 46), రచిన్ రవీంద్ర(20 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్లతో 46) కీలక ఇన్నింగ్స్ ఆడారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. సాయి కిషోర్, స్పెన్సర్ జాన్సన్, మోహిత్ శర్మ తలో వికెట్ తీసారు.

టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన సీఎస్కేకు ఓపెనర్లు రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి ఓవర్లోనే రుతురాజ్ గైక్వాడ్ ఇచ్చిన క్యాచ్ను సాయి కిషోర్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను చెలరేగాడు. ముఖ్యంగా రచిన్ రవీంద్ర విధ్వంసకర బ్యాటింగ్తో రఫ్ఫాడించాడు.

వరుస బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. అదే జోరులో రషీద్ ఖాన్ బౌలింగ్లో స్టంపౌటయ్యాడు. 4 పరుగుల దూరంలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో సీఎస్కే పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 69 పరుగులు చేసింది. క్రీజులోకి వచ్చిన అజింక్యా రహానే(12) విఫలమైనా.. శివమ్ దూబేతో కలిసి రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు.

హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని స్పెన్సర్ జాన్సన్ స్టంపౌట్ చేశాడు. డారిల్ మిచెల్తో కలిసి శివమ్ దూబే చెలరేగాడు. భారీ సిక్సర్లతో గుజరాత్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. ఈ క్రమంలో అతను 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని జోరుకు శివమ్ దూబే బ్రేక్ వేసినా.. జడేజా జట్టు స్కోర్ను 200 ధాటించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ రచిన్ రవీంద్ర తన ఫామ్ను కొనసాగించాడు. గుజరాత్ టైటాన్స్తో జరుగుతున్న రెండో మ్యాచ్లోనూ విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. 20 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్లతో 46 పరుగులు చేశాడు. మొత్తం 9 బౌండరీలతో గుజరాత్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. అయితే ధాటిగా అదే క్రమంలో మరోసారి హాఫ్ సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఉమేశ్ యాదవ్ వేసిన రెండో ఓవర్లో ఫైన్ లెగ్ దిశగా ఫ్లాట్ సిక్స్తో హిట్టింగ్కు తెరలేపిన రచిన్.. మరుసటి బంతిని కూడా బౌండరీకి తరలించాడు. అజ్మతుల్లా వేసిన మూడో ఓవర్లో వరుసగా రెండు బౌండరీలు బాదాడు. ఇక ఉమేశ్ యాదవ్ వేసిన నాలుగో ఓవర్లో 6, 4 బాది తాను ఎంతటి డేంజరస్ బ్యాటరో చాటి చెప్పాడు. ప్రతీ ఓవర్లో ఓ బౌండరీ బాదుతూ గుజరాత్ బౌలర్లకు చెమటలు పట్టించాడు. అజ్మతుల్లా వేసిన ఐదో ఓవర్లోనూ 6, 4 బాదిన రచిన్.. రషీద్ ఖాన్ వేసిన మరుసటి ఓవర్లో బౌండరీ బాది అదే జోరులో స్టంపౌటయ్యాడు.నాలుగు పరుగుల దూరంలో మరోసారి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. పవర్ ప్లే కండిషన్స్ను రెండు చేతులా అందిపుచ్చుకున్న రచిన్. సునామీ ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై సూపర్ కింగ్స్కు కావాల్సిన శుభారంభాన్ని అందించి వెనుదిరిగాడు.శివమ్ దూబే( 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్లతో 51) విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాటు రుతురాజ్ గైక్వాడ్(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 46) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో చెన్నై సూపర్ కింగ్స్ 207 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది.గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. సాయి కిషోర్, స్పెన్సర్ జాన్సన్, మోహిత్ శర్మ తలో వికెట్ తీసారు.

## హార్దిక్ తప్పులేదు..ఇక ఆపేయండి



ఐపీఎల్ 17వ సీజన్ను ముంబై ఇండియన్స్ ఓటమితో ఆరంభించింది. 2013 నుంచి తొలి మ్యాచ్లో ఓటమిపాలవ్వడం ముంబైకు ఓ ఆనవాయితీగా మారింది. యాదృచ్ఛికంగా 2012 నుంచి ఇప్పటివరకు లీగ్ మొదటి మ్యాచ్లో ముంబై ఒక్కసారి విజయం సాధించలేకపోవడం గమనార్హం.

అయితే గుజరాత్ టైటాన్స్తో జరిగిన తొలి మ్యాచ్లో ముంబై ఓటమికి కెప్టెన్ హార్దిక్ పాండ్య కారణమని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. సారథిగా పేలవమైన వ్యూహాలు, స్వార్థంతో హార్దిక్ ఆడాడని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. పవర్ప్లేలో హార్దిక్ రెండు ఓవర్లు బౌలింగ్ చేయడం, రషీద్ ఖాన్కు బయపడి బ్యాటింగ్ ఆర్డర్లో ఏడో స్థానంలో వచ్చాడని మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్తో సహా అభిమానులు విమర్శించారు. దీనిపై ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ స్పందించాడు. హార్దిక్కు మద్దతు ఇస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. టిమ్ డేవిడ్ తర్వాత హార్దిక్ బ్యాటింగ్కు రావడం గురించి పొలార్డ్ మాట్లాడుతూ.. "అది హార్దిక్ ఏకపక్ష నిర్ణయమని చెప్పలేం. జట్టుగా మాకు కొన్ని ప్రణాళికలు ఉంటాయి. మా బ్యాటర్ల గురించి ఓ ప్లాన్ ఉంటుంది. టాప్ ఆర్డర్ మ్యాచ్ను ముందుకు తీసుకెళ్లే బాధ్యత, అలాగే హిట్టర్లకు మ్యాచ్ ముగించే విధులు ఉంటాయి. గత కొంతకాలంగా ముంబైకు టిమ్ డేవిడ్ ఫినిషర్గా ఉన్నాడు. మరోవైపు గత కొన్నేళ్లుగా హార్దిక్ అదే పని చేస్తున్నాడు. వాళ్లు పరిస్థితులకు తగ్గట్లుగా ఆడతారు""ఆ నిర్ణయం అప్పటికప్పుడు తీసుకోలేదు. ముందుగా ఎవరు వెళ్లాలని చర్చించి ఆ నిర్ణయం తీసుకుని ఉంటారు. జట్టుగా నిర్ణయాలు తీసుకుంటాం. కాబట్టి 'హార్దిక్ నిర్ణయం తీసుకున్నాడు. హార్దిక్ ఇలా చేశాడు, అలా చేశాడు' అని అనడం ఆపేయండి. ఇక బౌలింగ్ విషయానికొస్తే.. గత రెండు సీజన్లలో గుజరాత్ టైటాన్స్ తరఫున హార్దిక్ కొత్త బంతితో పవర్ప్లే మంచిగానే బౌలింగ్ చేశాడు" అని పొలార్డ్ పేర్కొన్నాడు.గుజరాత్తో జరిగిన మ్యాచ్లో ముంబై 6 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లకు తొమ్మిది వికెట్లు కోల్పోయి 162 పరుగులే చేసింది. ఆరో స్థానంలో వచ్చిన డేవిడ్ 11 బంతుల్లో 10 పరుగులు, ఏడో స్థానంలో వచ్చిన హార్దిక్ 4 బంతుల్లో 11 పరుగులు చేసి ఔటయ్యారు. యితే ఓ దశలో ముంబై విజయానికి చివరి 6 ఓవర్లలో 48 పరుగులు అవసరమయ్యాయి. ముంబై చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి. కానీ ఫేవరేట్గా ఉన్న ముంబై ఇండియన్స్ విజయ తీరాలకు చేరలేకపోయింది. కాగా, ఉప్పల్ వేదికగా రేపు సన్రైజర్స్ హైదరాబాద్తో ముంబై ఇండియన్స్ తలపడనుంది.

# రోహిత్‌కు ఇదే చివరి సీజన్ : ముంబై కోచ్ సంచలన వ్యాఖ్యలు



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గురించి ఆ జట్టు ప్రధాన కోచ్ మార్క్ బౌచర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్కు ఇదే చివరి సీజన్ అని పేర్కొన్నాడు. ముంబై ఇండియన్స్ గ్రూప్ మొత్తం ఇదే ఆలోచనతో ఉందని బౌచర్ పేర్కొన్నాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది.దాదావు నెల రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మార్క్ బౌచర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. అయితే ఇది వివాదాస్పదంగా మారడంతో ఈ ఇంటర్వ్యూను సోషల్ మీడియా నుంచి తొలగించారు. కానీ ఓ నెటిజన్ దాన్ని సేవ్ చేసుకుని తన ఖాతా నుంచి తాజాగా అప్లోడ్ చేశాడు. రోహిత్–హార్దిక్ వివాదం ముదురుతున్నఈ సమయంలో ఈ వీడియో ఇప్పుడు వైరల్గా మారుతోంది.

మార్క్ బౌచర్ ఇచ్చిన ఈ ఇంటర్వ్యూకి రోహిత్ భార్య రితికా సజ్దేహ్ చేసిన కామెంట్ చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. రోహిత్ను తప్పించడం క్రికెటింగ్ విషయమని, భావోద్వేగంతో ఆలోచించవద్దని మార్క్ అన్నాడు. దీనికి రితికా 'ఈ నిర్ణయంలో చాలా తప్పులున్నాయి' అంటూ కామెంట్ చేశారు.మరోవైపు రోహిత్కు ఇదే చివరి సీజన్ అంటూ మార్క్ బౌచర్ చేసిన వ్యాఖ్యలతో ముంబై ఇండియన్స్ గ్రూప్లో విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రోహిత్ అభిమానులు ముంబై ఫ్రాంచైజీపై మండిపడుతున్నారు. గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో హార్దిక్ పాండ్యకు ఎదురైన చేదు అనుభవాన్ని మరవకముందే ఈ వీడియో మరోసారి లీక్ కావడం ముంబై ఇండియన్స్కు కొత్త తలనొప్పిగా మారింది.అహ్మదాబాద్ వేదికగా జరిగిన గుజరాత్ టైటాన్స్ మ్యాచ్లో హార్దిక్ను హేళన చేస్తూ రోహిత్కు అభిమానులు బ్రహ్మరథం పట్టిన విషయం తెలిసిందే. హార్దిక్ టాస్కు వచ్చినప్పుడు, బౌలింగ్, బ్యాటింగ్ చేసినప్పుడు రోహిత్ నినాదాలతో స్టేడియం మార్మోగింది. అంతేగాక జట్టులో సఖ్యత లేదని ఈ మ్యాచ్లో కనపడింది. హార్దిక్ నాయకత్వ ఆలోచనలను రోహిత్తో పాటు బుమ్రా వ్యతిరేకించడం మైదానంలో స్పష్టంగా కనిపించింది.అయితే హార్దిక్కు ముంబై ఇండియన్స్ అభిమానుల మద్దతు దక్కేలా ఫ్రాంచైజీ ప్రయత్నాలు చేస్తోంది. తన సోషల్ మీడియా ఖాతాలో హార్దిక్ కంటే రోహిత్కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. రోహిత్కు అపారమైన గౌరవం ఇస్తున్నట్లు ప్రేక్షకుల్లో భావన కలిగించేలా హిట్ మ్యాన్కు సంబంధించిన పోస్టను ఎక్కువగా అప్లోడ్ చేస్తోంది. ఈ సమయంలో మార్క్ బౌచర్ ఇంటర్వ్యూ క్లిప్ బయటకు రావడం ముంబై యాజమాన్యాన్ని కలవరపెడుతోంది. కాగా, ఉప్పల్ వేదికగా రేపు సన్రైజర్స్ హైదరాబాద్తో ముంబై ఇండియన్స్ తలపడనుంది.

## హార్దిక్‌తో గొడవ లేదని

# రోహిత్ ఎందుకు చెప్పట్లేదు?



ముంబై ఇండియన్స్కు ఊహించని కొత్త సమస్య ఎదురైంది. స్టార్ ఆల్రౌండర్ కొరత తీరాలని, జట్టు సమస్యలు తొలగిపోవాలని గుజరాత్ టైటాన్స్ను ఒప్పించి మరి హార్దిక్ పాండ్యను ముంబై ఫ్రాంచైజీ తిరిగి సొంతం చేసుకుంది. కానీ ఉన్న సమస్యలు తీరకపోగా కొత్త తలనొప్పి వచ్చి చేరింది.రోహిత్ శర్మ–హార్దిక్ పాండ్య మధ్య విభేదాలు ఉన్నట్లు జరిగిన ప్రచారం నిజమే అన్నట్లుగా తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్తో జరిగిన తొలి మ్యాచ్లోనే జట్టులో సఖ్యత లేదని తెలుస్తోంది. హార్దిక్ నాయకత్వ ఆలోచనలను రోహిత్తో పాటు బుమ్రా వ్యతిరేకించడం మైదానంలో స్పష్టంగా కనిపించింది. మరోవైపు హార్దిక్కు జట్టులో పాటు బయటా ఒత్తిడి పెరిగింది. ప్రేక్షకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. అంతేగాక ఫామ్ కోల్పోవడం హార్దిక్కు మరింత భారంగా మారింది.

అయితే హార్దిక్కు ముంబై ఇండియన్స్ అభిమానుల మద్దతు దక్కేలా ఫ్రాంచైజీ ప్రయత్నాలు చేస్తోంది. తన సోషల్ మీడియా ఖాతాలో హార్దిక్ కంటే రోహిత్కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. రోహిత్కు అపారమైన గౌరవం ఇస్తున్నట్లు ప్రేక్షకుల్లో భావన కలిగించేలా హిట్ మ్యాన్కు సంబంధించిన పోస్టను ఎక్కువగా అప్లోడ్ చేస్తోంది.అయితే హార్దిక్ పాండ్యతో విభేదాలు ఏమీ లేవని, కెప్టెన్సీ మార్పు ఇష్టపూర్వకంగా జరిగిందని రోహిత్ శర్మ స్వయంగా చెప్పే వరకు ఈ వివాదం ముగిసిపోదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై రోహిత్ మౌనం వీడేంత వరకు ఈ గొడవ కొనసాగుతూనే ఉంటుందని అంటున్నారు. కాగా, రోహిత్ ఇప్పటివరకు దీనిపై ఎందుకు స్పందించట్లేదని అసలు ప్రశ్న.ఈ సమస్యను పరిష్కారించాలని రోహిత్ భావిస్తే ఈపాటికే వివరణ ఇచ్చేవాడు. కానీ రోహిత్ అలా చేయట్లేదు. కెప్టెన్సీ మార్పు ఏకపక్షంగా సాగిందని ప్రజలకు పరోక్షంగా రోహిత్ వెల్లడిస్తున్నడాని విశ్లేషకులు తమ వాదన వినిపిస్తున్నారు. మరోవైపు హార్దిక్– రోహిత్తో కలిసి ఓ చిన్న ఇంటర్వ్యూని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు కలిసిన ఇంటర్వ్యూతో అయినా వివాదం సద్దుమణుగుతుందని భావిస్తున్నట్లు సమాచారం.ఇంటర్వ్యూకి రోహిత్ ఒప్పుకోకపోతే సమస్య మరింత ముదురుతుంది. ఇక రోహిత్ మాటలు తమ అభిమానులు వినాలంటే హిట్ మ్యాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకునే సందర్భం వరకు వేచి చూడాలి లేదా వ్యాఖ్యాతలు రోహిత్తో స్పెషల్గా ముచ్చటించే వరకు వెయిట్ చేయాలి. కాగా, ఉప్పల్ వేదికగా రేపు సన్రైజర్స్ హైదరాబాద్తో ముంబై ఇండియన్స్ తలపడనుంది.

# రూ.6.80కోట్లు పలికిన స్టార్ ప్లేయర్ బెంచ్‌కే

ఐపీఎల్ 17వ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ మరో సమరానికి సిద్ధమైంది. ఉప్పల్ వేదికగా బుధవారం ముంబై ఇండియన్స్తో తలపడనుంది. తొలి మ్యాచ్లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని సొంత మైదానంలో చెలరేగాలని ఎస్ఆర్హెచ్ కసిగా సన్నద్ధమవుతోంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ నాలుగు పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఓడినప్పటికీ హైదరాబాద్ పోరాటం అద్వితీయం.అయితే బలమైన ముంబై ఇండియన్స్పై పైచేయి సాధించడానికి సన్రైజర్స్ ప్రణాళికలు రచిస్తోంది.తుదిజట్టు కూర్పు గురించి ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటివరకు ఈ సీజన్లో జరిగిన మ్యాచ్లన్నీ ఆతిథ్య జట్లే విజయం సాధించాయి. ఈ లెక్కను కొనసాగిస్తూ హార్దిక్ సేనను చిత్తుచేయాలని హైదరాబాద్ ప్లాన్ వేస్తోంది.

ఆధిక్యం ఎవరిది?

ఐపీఎల్లో హైదరాబాద్, ముంబై 21 మ్యాచ్లో తలపడ్డాయి. తొమ్మిదింట్లో, ముంబై 12 మ్యాచ్లో విజయం సాధించాయి. గత సీజన్లో జరిగిన రెండు మ్యాచ్లో ముంబై ఇండియన్సే పైచేయి. 2022లో ఆడిన ఒక్క మ్యాచ్లో సన్రైజర్సే గెలిచింది.

హెడ్కు నిరాశే

గత మ్యాచ్లో ఆడిన తుది జట్టునే కొనసాగించాలని యాజమాన్యం భావిస్తోంది. ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, మార్కో జేన్సన్తో పాటు కెప్టెన్ కమిన్స్ ఓవర్సీస్ ప్లేయర్లుగా తుదిజట్టులో కొనసాగనున్నారు. దీంతో వేలంలో రూ. 6.80 కోట్లు పలికిన హైదరాబాద్ నయా ప్లేయర్ ట్రావిస్ హెడ్కు నిరాశే మిగిలనుంది. కాగా, కోల్కతా మ్యాచ్లో స్పిన్నర్ మయాంక్ మార్కండే రెండు వికెట్లు తీసినప్పటికీ ధారళంగా పరుగులు సమర్పించుకున్నాడు. షాబాజ్ అహ్మద్ ఒక్క ఓవర్ వేసి 14 పరుగులు ఇచ్చాడు.

సుందర్పై వేటు!

కానీ ఉప్పల్ మైదానంలో మార్కండే, షాబాజ్ బంతితో సత్తాచాటుతారనే నమ్మకంతో వారిద్దరికి యాజమాన్యం మరో అవకాశం ఇస్తుంది. పైగా షాబాజ్ బ్యాటుతో మెరిశాడు. దీంతో ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ జట్టులో రావడానికి మరికొంత కాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ శర్మ కూడా రాణించడంతో సుందర్ను బెంచ్కే పరిమితం చేయనున్నారు.

సన్రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు (అంచనా)

మయాంక్ అగర్వాల్, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, మార్కో జేన్సన్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, నటరాజన్

ఇంపాక్ట్ ప్లేయర్: అభిషేక్ శర్మ

పూర్తి జట్టు: ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్రమ్, అబ్దుల్ సమద్,



రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జేన్సన్, వాషింగ్టన్ సుందర్, సాన్విర్సింగ్ , భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగ, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్ మహరాజ్ సింగ్, జాతవేద్ సుబ్రమణ్యన్.

